నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
1
యాదాద్రిభువనగిరి
బుధవారం 26 జులై 2023

తైక్వాండోలో మోడల్ స్కూల్ విద్యార్థికి బంగారు పతకం



నవతెలంగాణ-చౌటుప్పల్

ఈ నెల 22,23 తేదీల్లో బెంగుళూరులో నిర్వహించిన ఐదవ జాతీయస్థాయి తైక్వాండో పోటీల్లో చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లక్కారంలోని మోడల్ స్కూల్ 8వ తరగతి విద్యార్థి ప్రజాపత్ రామ్‌ప్రసాద్ పాల్గొని బంగారు పతకం సాధించాడని పాఠశాల ప్రిన్సిపాల్ కె.దీప తెలిపారు. మంగళవారం పాఠశాలలో రామ్‌ప్రసాద్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కోచ్ శివసాయి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


ఆరోగ్య మహిళ కార్యక్రమానికి విశేష స్పందన

నవతెలంగాణ-నేరేడుచర్ల

రాష్ట్ర ప్రభుత్వము మహిళల ఆరోగ్యం కోసం ప్రవేశపెట్టిన ఆరోగ్య మహిళా కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని , ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా కార్యక్రమానికి మహిళల నుండి మంచి స్పందన లభిస్తుందని జిల్లా కీటక జనిత వ్యాధుల నివారణ అధికారి వి. సాహితీ అన్నారు. మున్సిపల్‌పరిధిలోని మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో డాక్టర్ పి.నాగిని ఆధ్వర్యంలో ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి మహిళల ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం 43 మందికి మహిళలకు రక్త నమూనాలు సేకరించి పరీక్షలు చేయగా అవసరమైన 31 మందికి చెందిన మహిళల రక్త నమూనాలను సూర్యాపేట టీ హబ్‌కు పంపించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు పున్న నాగిని, ఆర్.శృతి, సూపర్‌వైజరు జయమ్మ, స్వాతి, సునీత, పాల్గొన్నారు.

- ఆర్థిక, రాజకీయ బలమైన అభ్యర్థుల కోసం కాంగ్రెస్ వేట
- చింతల, జిట్టావైపు చూపు
- కుంభంకు ఎమ్మెల్సీ, ఎంపీ ?

వేడెక్కిన... యాదాద్రి రాజకీయాలు





యాదాద్రి భువనగిరి జిల్లాలో రోజురోజుకు రాజకీయాలు వేడెక్కుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికలు ముందస్తుగా ఉండడంతో ఆ ఎన్నికల కోసం కాంగ్రెస్ భువనగిరి స్థానాన్ని ఎలాగైనా చేజిక్కించుకోవాలని ప్రయత్నం చేస్తుంది. బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ కొట్టాలని మరోవైపు తమ ప్రయత్నాలు చేస్తుంది. ఆయా పార్టీల నాయకులను తమ పార్టీల్లోకి చేర్చుకుంటున్నారు.

నవతెలంగాణ - భువనగిరి

జిల్లాలో రోజురోజుకు రాజకీయాలు వేడెక్కుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికలు ముందస్తుగా ఉండడంతో ఆ ఎన్నికల కోసం కాంగ్రెస్ భువనగిరి స్థానాన్ని ఎలాగైనా చేజిక్కించుకోవాలని ప్రయత్నం చేస్తుంది. బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ కొట్టాలని మరోవైపు తమ ప్రయత్నాలు చేస్తుంది. సుమారు ఆరు నెలలుగా కుంభ అనిల్ కుమార్ రెడ్డి తన రాజకీయ నిర్ణయం స్పష్టంగా ప్రకటించలేకపోయారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి రాజకీయ చత్రుత ముందు వెనుకడుగు వేశారు. కాంగ్రెస్ లో కొనసాగుదామని అనుకున్న ఎక్కడనో అతనికి అసంతృప్తి ఎక్కువైపోయింది. దీంతో రెండు రోజుల కిందట మంత్రి జగదీశ్ రెడ్డితో మంతనాలు జరిపారు. కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి ఎంపీ, లేక ఎమ్మెల్సీ స్థానం కేటాయించడానికి వారు సిద్ధపడినట్టు సమాచారం. దీంతో అనిల్ కుమార్ రెడ్డి ఉదయం ప్రత్యేక సమావేశం భువనగిరిలో సమావేశం నిర్వహించి కోమటిరెడ్డి తన ఇబ్బందులు గురి చేస్తున్నారని క్యాడర్‌కు వివరించి చెప్పారు. సాయంత్రం మంత్రి జగదీశ్‌రెడ్డితో కలిసి ప్రగతి భవన్‌కి వెళ్లి గులాబీ జెండా కప్పుకున్నారు. ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉంది. ఒక విధంగా చెప్పాలంటే మొదటి స్థానంలో ఉంటుంది. వర్గపోరుతో ఎప్పుడు ఓడిపోతూ ఉంటుంది. డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి వెళ్లిపోవడంతో నాయకులు, కార్యకర్తలు అయోమయంలో పడిపోయారు. ముఖ్యంగా వలిగొండ మండలంలో క్యాడర్ కుంభం వైపే వెళ్లారు. కాంగ్రెస్ నుండి నియోజకవర్గమంతా కార్యకర్తలను తీసుకొని వెళ్లడానికి ఒక ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడానికి బీఆర్ఎస్‌లో చేరిన కుంభం తన కేడర్లకు ఫోన్లు చేస్తున్నట్టు సమాచారం. కుంభం చేరికతో బీఆర్ఎస్‌కు బలం చేకూరింది.

కాంగ్రెస్ దిద్దుబాటు చర్యలు

కాంగ్రెస్ పార్టీ ద్వితీయ నాయకులు రాత్రికి రాత్రే కుంభ అనిల్ కుమార్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు .ఎంపీ కోమటిరెడ్డి దుర్భాషలాడిన కుంభం అనుచరులు కాంగ్రెస్ వైపే ఉంటామని తేల్చి చెప్పేశారు. కానీ వారి పరిస్థితి కుడితిలో ఎలకపడ్డ చందంగా మారింది. మంగళవారం భువనగిరి న్యూ వివేరా హోటల్ లో కోమటిరెడ్డి వెంకటరెడ్డి డైరెక్షన్లో జిల్లా కాంగ్రెస్ శ్రేణులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

చింతలకు,జిట్టాకు ఆహ్వానం?

భువనగిరి నియోజకవర్గంలో పట్టున్న నాయకులు చింతల వెంకటేశ్వర రెడ్డి, జిట్టా బాలకృష్ణారెడ్డిలకు కాంగ్రెస్ పార్టీ ఆహ్వానం పలికినట్టు సమాచారం. చింతల వెంకటేశ్వర్ రెడ్డి గతంలో సుమారు 30 ఏండ్ల పాటు కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ ముందుకు పోయారు. మాజీ మంత్రి ఎలిమినేటి ఉమా ఉమమాధవరెడ్డి పై ఎమ్మెల్యేగా నిలబడి కొద్దిపాటి కోట్లతో ఓడిపోయారు. సొంత క్యాడర్ ఇప్పటికి చెక్కుచెదరకుండా ఉంది. సుమారు 9 ఏండ్ల క్రితం బీఆర్ఎస్‌లో చేరిన ఎలాంటి అవకాశాలు ఇవ్వకపోవడంతో నిరుత్సాహంలో ఉన్నారు. రాజకీయ వ్యూహ కర్తగా, అందరికీ తెలిసిన వ్యక్తిగా పేరు ఉన్నది . ఈవిషయంపై నవతెలంగాణ ప్రశ్నించగా తన యొక్క అనుచరులతో మాట్లాడిన తర్వాత నిర్ణయం తీసుకుంటానని తెలిపారు. జిట్ట బాలకృష్ణారెడ్డి ఈ నియోజకవర్గంలో ముందు నుండి పట్టుంది. తెలంగాణ ఉద్యమంలో మొదటి నుండి పనిచేసి టికెట్ రాకపోవడంతో అతను స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి కొద్ది ఓట్లతో ఓడిపోయారు. అతనిపై ప్రజల్లో ఇంకా సానుభూతి ఉంది. గత అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ మద్దతు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన అనుకున్నంతగా మెజార్టీ రాలేదు. బీజేపీ నాయకులు పూర్తిస్థాయిలో పనిచేయకుండా బీఆర్ఎస్ అభ్యర్థికి లోపాయకరంగా సపోర్ట్ చేసినట్టు సమాచారం. ఇతను కాంగ్రెస్ పార్టీలోకి వస్తే పార్టీకి మరింత బలం పెరిగే అవకాశం ఉంది. బీజేపీ పై అతనికి అసంతృప్తి ఉంది. బీఆర్ఎస్ పై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని బహిరంగంగానే ఇటీవల మీడియా ముందు తన అభిప్రాయాన్ని అసంతృప్తి వ్యక్తపరిచారు. వీరిద్దరూ కాంగ్రెస్ పార్టీలోకి కనుక వచ్చి ఐక్యంగా పనిచేస్తే కొండంత బలంగా ఉంటుంది. ఆర్థికంగా చింతల వెంకటేశ్వర రెడ్డి బలంగా ఉన్న జిట్టా ఆర్థకంగా బలంగా లేరు. కానీ తనకున్న ఎన్ఆర్ఐ ఇతర స్నేహితులతో ఆర్థిక ఇబ్బందులు లేకుండా చూసుకునే సమర్థులు.

వామపక్షాలు ఓట్లు కీలకం

యాదాద్రి భువనగిరి జిల్లాలో వామపక్షాల ఓట్ల కీలకంగా మారనున్నాయి. సీపీఐ(ఎం)కు ఆలేరు , భువనగిరి నియోజకవర్గాలలో కలిపి సుమారు20 నుండి 25వేల ఓట్లు ఉంటాయి. సీపీఐకి సుమారు పదివేల ఓట్లు ఉంటాయి. ఇటీవల జరిగిన మునుగోడు ఎన్నికల్లో వామపక్షాల పాత్ర స్పష్టంగా కనబడ్డది. వీరు మద్దతిస్తే అ పార్టీ అభ్యర్థుల గెలుపు నల్లేరు మీద నడకనే.సీపీఐ(ఎం)కు భువనగిరి, బీబీనగర్, వలిగొండ, పోచంపల్లి , మోత్కూరు, రామన్నపేట, చౌటుప్పల్ మండలాలతో పాటు పట్టణ కేంద్రంలో మంచి పట్టు ఉంది. అంకుఠిత భావంతో పనిచేసే క్యాడర్ ఉంది. సీపీఐకి యాదగిరిగుట్ట ,రాజాపేట, భువనగిరి మండలం, చౌటుప్పల్ ,సంస్థ నారాయణపురంలో పట్టు ఉంది.

బీజేపీలో అంతా అయోమయం

బీజేపీ గతంలో కంటే తన ఓట్ల శాతాన్ని పెంచుకున్నా అంతా అయోమయంగానే ఉంది. మూడు వర్గాలుగా ముందుకు పోతుంది. భువనగిరి ఎమ్మెల్యే స్థానానికి పివి.శ్యాంసుందర్‌రావు, పాశం భాస్కర్, గూడూరు నారాయణరెడ్డి ఎవరికివారు ప్రయత్నాలు చేస్తున్నారు. ఆలేరు నియోజకవర్గంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, కాసం వెంకటేశ్వర్ రెడ్డి, హరి శంకర్ గౌడ్, పడాల శ్రీనివాస్ పోటీ పడుతున్నారు. బూర నర్సయ్య గౌడ్ గతంలో మాదిరిగానే భువనగిరి నియోజకవర్గం ఎంపీ స్థానం ఇవ్వడానికి సుముఖత ఉంది. కానీ అంతర్గత కుమ్ములాటలు, గ్రూపు రాజకీయాలతో బీజేపీ పోటీ ఇచ్చే అవకాశాలు చాలా తక్కువ. కాంగ్రెస్‌లో ఏర్పడ్డ అంతర్గత విభేదాలు ఆసరాగా చేసుకోని బీఆర్ఎస్ ముందుకు పోతుందో చూడాలి.



మణిపూర్ సీఎం తక్షణమే గద్దె దిగాలి

- - మణిపూర్ లో శాంతిని నెలకొల్పాలి
- సీపీఐ(ఎం), సీపీఐ ఆధ్వర్యంలో నల్లగొండలో ప్రదర్శన సభ

నవతెలంగాణ -నల్లగొండ కలెక్టరేట్

ప్రపంచ దేశాల ముందు తలదించుకునే విధంగా బీజేపీ మోడీ డబల్ ఇంజన్ సర్కార్ మణిపూర్ లో మత ఉన్మాదుల కనుసన్నలలో దాడులు జరిగాయని అన్నదమ్ముల లాంటి మైథిలి, కుకీల మధ్యన ఘర్షణకు దారిదీసి అత్యంత దారుణంగా మహిళలపై హత్యలు, లైంగికదాడులు జరుపుతున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం లు ఆరోపించారు. మంగళవారం సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో నల్లగొండ సుభాష్ విగ్రహం నుండి ప్రకాశం బజార్, భాస్కర్ టాకీస్, రాష్ట్రపతి రోడ్డు, పెద్ద గడియారం సెంటర్ నుండి బస్టాండ్ వరకు ప్రదర్శన నిర్వహించి ప్రజలను రక్షించలేని ముఖ్యమంత్రి తక్షణమే గద్దె దిగాలని హత్యలు అత్యాచారాలకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని మణిపూర్ లో శాంతిని నెలకొల్పాలని, మతోన్మాదుల దాడులను అరికట్టాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అటవీ సంపద కొల్లగొట్టడంలోనూ, మెయితీలే ముందుంటారని నరికిన చెట్లను మెయితీ అధినేతలు కొనుగోలు చేస్తారని కుకీలు దీని నుంచి చిన్న మొత్తాన్ని పొందుతారని ఈ అడవిని మెయితీ వ్యాపారులు స్వాధీనం చేసుకోవాలని కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. మాఫియా గ్రూపులను అణిచివేసేందుకు చర్యలు తీసుకోకపోగా, కుకీ వ్యతిరేక ప్రచారానికి సంగ్ పరివార్, బీజేపీ ప్రభుత్వం నాయకత్వం వహిస్తున్నాయని ఆరోపించారు. మరోవైపు దశాబ్దాలుగా నివాసముంటున్న కుకీలు మయన్మార్ నుంచి అక్రమంగా వలస వచ్చిన వాళ్లగా చిత్రీకరిస్తూ వచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారన్నారు. హింసాకాండలో వంద మందికి పైగా మరణించినట్లు అధికారికంగా ధ్రువీకరించిప్పటికీ, వివిధ ఏజెన్సీలు సుమారు 200 దాకా మరణాలు సంభవించినట్లు సూచిస్తున్నాయన్నారు. వెయ్యి మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారని ఐదు వేలకు పైగా ఇళ్లు దగ్ధమయ్యాయని దాదాపు రెండు వందల గ్రామాలు అగ్నికి ఆహుతయ్యాయని 60,000 మంది శరణార్థులుగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, బండ శ్రీశైలం, సయ్యద్ హాశం, పాలడుగు ప్రభావతి, జిల్లా కమిటీ సభ్యులు ఎండి. సలీం, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రావణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, ఆర్. అంజయ్య చారి, బొలుగూరి నరసింహ, గురుజ రామచంద్రు, తిరుపారి నరసింహ, గిరి రమ, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గంజి మురళీధర్, మల్లం మహేష్, దండంపల్లి సత్తయ్య, నన్నూరి వెంకటరమణ రెడ్డి, తుమ్మల పద్మ, నలగొండ మండల కార్యదర్శి నలపరాజు సైదులు, తిప్పర్తి మండల కార్యదర్శి మన్యం బిక్షం, మాడుగులపల్లి మండల సహాయ కార్యదర్శి శ్రీకర్, కుంభం కృష్ణారెడ్డి, కొండ వెంకన్న, పోలే సత్యనారాయణ, జిల్లా అంజయ్య, అద్దంకి నరసింహ, భూతం అరుణ కుమారి, దండంపల్లి సరోజ, సిపిఐ నాయకులు బరిగల వెంకటేష్, చాపల శ్రీను, లెనిన్, ఉప్పుల గోపాల్, బొల్లు రవీందర్, మైలా యాదయ్య, లింగమ్మ, బొల్లెపల్లి మంజుల, ఉమారాణి, తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి నిరుపేదలకు వరం

నవతెలంగాణ -నకిరేకల్



కల్యాణ లక్ష్మి పథకం నిరుపేదలకు వరంలాంటిదని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 45 మంది లబ్దిదారులకు మంజూరైన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. పేదింటి ఆడపడుచులకు అండగా కళ్యాణలక్ష్మీ,షాది ముబారక్ పథకం నిలిచిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతీ పథకం వెనక ఓ మానవీయకోణం దాగి ఉందన్నారు.గత ప్రభుత్వాలు ఏనాడు పేదింటి ఆడబిడ్డల వివాహానికి డబ్బులు సహాయం చేయలేదన్నారు.ఈ కార్యాలయంలో నల్లగొండ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, జడ్పీటీసీ మాధ ధనలక్ష్మి నగేష్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ పల్ రెడ్డి మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ప్రగడపు నవీన్ రావు, పట్టణ అధ్యక్షుడు యల్లాపు రెడ్డి సైది రెడ్డి తదితరులు ఉన్నారు.

భూ, ప్రజా సమస్యలపై పోరాటాలు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్



నవతెలంగాణ - భువనగిరి

భూ, స్థానిక సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఆగస్టునెలలో దఫాలవారిగా పోరాటాలు నిర్వహిస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు. ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ అధ్యక్షతన జరిగిన జిల్లా వర్క్ షాప్‌లో వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లోనూ స్థానిక సమస్యలు అనేకం ఉన్నాయన్నారు. అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన అంశాలు నేటికీ అమలు కాక సామాన్య మధ్యతరగతి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రతి కుటుంబానికి డబుల్ బెడ్రూమ్ ఇల్లు ఇస్తామని, దళితులకు మూడు ఎకరాల భూమి పంపిణీ చేస్తామని జిల్లాలో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి, అనేక వాగ్దానాలు చేసిన ప్రభుత్వం నేటికీ అమలు చేయకుండా మొద్దు నిద్రలో ఉందని విమర్శించారు. మూసిని ప్రక్షాళన చేసి గోదావరి జలాలు అందిస్తామని హామీ ఇచ్చి ఇప్పటికీ మూసి ప్రక్షాళన పట్టించుకునే పాపాన పోలేదన్నారు. పిల్లాయిపల్లి, ధర్మారెడ్డిపల్లి, బునాదిగాని కాలువలను పూర్తి చేయకుండా రైతాంగానికి సాగునీరు అందించడంలో జాప్యం జరుగుతుందన్నారు. గ్రామాల్లో వీధిలైట్లు, మరుగుదొడ్డి, అంతర్గత సీసీ రోడ్లు అనేక సమస్యలు ఉన్నాయన్నారు. వాటి పరిష్కారం ఆగస్టు నెలలో ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. అంతకుముందు అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మంగ నర్సింహులు, మాటూరి బాలరాజు, దోనూరి నర్సిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు సిర్పంగి స్వామి, దయ్యాల నరసింహ, బోల్లు యాదగిరి, బబ్బురి పోషెట్టి, గంగదేవి సైదులు, బొడ్డుపల్లి వెంకటేష్, ఎండి పాష,మద్దెల రాజయ్య, మాయ కృష్ణ, బండారు నరసింహ, మద్దేపురం రాజు, గడ్డం వెంకటేష్ ,ఎంఎ ఇక్బాల్, వనం ఉపేందర్,మండల కార్యదర్శులు దూపటి వెంకటేష్, కూరపాటి రాములు,ప్రజాసంఘాల నాయకులు వనం రాజు, ఈర్లపల్లి ముత్యాలు, సందెల రాజేష్, రాగీరు కిష్టయ్య ప్రకాష్, నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- కలెక్టర్ ఎస్.వెంకట్రావు



నవతెలంగాణ-మునగాల

ప్రజా సమస్యలను త్వరితగతిన పరి ష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎస్. వెంక ట్రావు సూచించారు. వర్షాల ప్రభావంతో రాష్ట్ర ప్రభుత్వం రెడ్ అలర్ట్ ప్రకటించిన నేపథ్యంలో మంగళవారం మునగాలలో ఆకస్మికంగా పర్యటించారు.ఈ సందర్భంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో పలు అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు.గ్రామపంచాయతీ కార్మికులు నిరవధిక సమ్మె చేస్తున్న కారణంగా గ్రామాలలో శానిటేషన్, మంచినీటి సౌకర్యం,వీధిలైట్ల ఏర్పాటు, పల్లె ప్రకృతి నిర్వహణకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు.ధరణి పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ధరణి పోర్టల్ ద్వారా అన్ని రకముల మాడ్యూల్స్, టీడీపీలు ధరణి ట్రాన్సాక్షన్స్, భూ సమస్యలు పెండింగ్‌లో ఉన్నట్లయితే వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.ఓటరునమోదుపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ఎలక్షన్ ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని ఆదేశించారు.మన ఊరు మనబడి కా ర్యక్రమంలో చేపట్టిన పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు.పాఠశాలలో శిథి లావస్థలో ఉన్న తరగతి గదుల్లో విద్యా ర్థులను కూర్చోబెట్టకుండా జాగ్రత్తలు తీ సుకోవాలని సూచించారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై అ ధికారులు నిర్లక్ష్య వహించకుండా పనులు త్వరితగతిన పూర్తయ్యే విధంగా చూడాలన్నారు.భారీ వర్షాలు కురుస్తు న్నందున అధికారులు మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.అనంతరం మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో తరగతి గదిలోకి వెళ్లిన జి ల్లా కలెక్టర్ ఉపాధ్యాయుడిగా మారి వి ద్యార్థులను ప్రశ్నించి వారి సామర్థ్యాల ను పరీక్షించారు.తరగతి గది సౌకర్యా లను,పాఠశాల స్థితిగతులను విద్యార్థు లను అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశంలో తహసీల్దార్ నెహ్రూనాయక్,పలువురు అధికారులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పన

- అదనపు కలెక్టర్ కుష్బూ గుప్తా

నవతెలంగాణ- కట్టంగూర్



పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులను కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్, నకిరేకల్ అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కుష్బూ గుప్త తెలిపారు. నకిరేకల్ అసెంబ్లీ రిటర్నింగ్ అధికారిగా ఎన్నికల సంఘం చేత నియమించబడిన అదనపు కలెక్టర్ మంగళవారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని కలిమెర గ్రామంలోని 8 పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అందులో ఉన్న వసతులను సమీక్షించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్, తాగునీరు వసతులతో పాటు వృద్ధులు, వికలాంగుల కోసం ర్యాంపుల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆమె వెంట కట్టంగూర్ తహసిల్దార్ పల్నాటి శ్రీనివాస్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి పోరెల్ల సునీత, మండల పంచాయతీ అధికారి అత్తర్ ఫర్వేజ్, ఆర్ ఐ కుమార్ రెడ్డి ఉన్నారు.



వారం రోజుల్లో సమస్యలను పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-తుంగతుర్తి

తెలంగాణ గిరిజన సంక్షేమబాలికల పాఠశాల పరిసరాలు అధ్వాన్నంగా ఉన్నాయని సమస్యలను వారం రోజుల్లో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల పాఠశాల విద్యార్థులుత్రాగునీరు కలుషితం కావడంతో విద్యార్థులు వాంతులు, విరోచనాలతో బాధపడుతున్న విషయం తెలుసుకొని పాఠశాలను సందర్శించారు.పరిసరాలను కలియదిరిగారు.ఈ మేరకు పాఠశాలలోని వంట గదులను,తరగతి గదులతో పాటు,పరిసరాలను, వాటర్ సప్లై ప్రదేశాలను పరిశీలించారు.పాఠశాలలో విద్యార్థులు తాగడానికి మినరల్ వాటర్ లేకపోవడంతో కలుషిత మంచినీరు తాగి విద్యార్థులు అనారోగ్యం పాలవుతున్నారన్నారు..వెంటనే పాఠశాలలో విద్యార్థులు తాగడానికి మినరల్ వాటర్ ఏర్పాటు చేయాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు..వర్షాకాలం దృష్ట్యా విద్యార్థులకు సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ముందస్తుగా చర్యలు చేపట్టాలన్నారు.పాఠశాల ఆవరణంలో దోమలు నిల్వ ఉండకుండా మట్టి పోసి చదును చేయాలని సూచించారు.విద్యార్థులకు మెనూప్రకారం ఆహారం అందించాలని,నాణ్యమైన కూరగాయలను మాత్రమే వాడాలని సూచించారు.పాఠశాలలో సమస్యలు చాలా ఉన్నాయని, వారం రోజులలో నెలకొన్న సమస్యలు పరిష్కరించకపోతే చర్యలు తీసుకుంటామని ప్రిన్సిపాల్ దుర్గాభవానిని హెచ్చరించారు.విద్యార్థులు అదనపు కలెక్టర్‌ను కలిసి తమకు నెలకొన్న సమస్యలను వివరించారు. వాటర్ కలుషితం కావడంతో విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారని, నీటి శాంపిల్‌ను ల్యాబ్ పంపిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వారితో ఆర్సీఓ లక్ష్మయ్య, ఎంపీడీవో భీమ్‌సింగ్‌నాయక్,తహసీల్దార్ రాంప్రసాద్, ఎంఈఓ బోయిని లింగయ్య పాల్గొన్నారు.

ఆట వస్తువులు పంపిణీ

నవతెలంగాణ- సంస్థాన్‌నారాయణపురం

మంత్రి కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కూసుకుంట్ల శ్రీనివాసరెడ్డి ఆట వస్తువులను పంపిణీ చేశారుఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వీరమల్ల భానుమతి, నిర్మల వెంకటేష్,కత్తుల లక్ష్మయ్య,కట్టెల బిక్షపతి, ఈసం యాదయ్య,శికిలమెట్ల శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL AT HYDERABAD - 1

O.A. No. 85 / 2022

State Bank Of India having its ARM Branch at H. No.1-8-563/1, RTC Cross Road, Opp. Sandhya Theatre, 1st Floor, Chikkadapally, Hyderabad, Telangana 500020 Having its local Head Office at : Bank Street, Koti, Hyderabad-500001. ...Applicant

Versus

1. **M/s Sree Vaishnavi Stone Crusher,** Thru Proprietor Smt. P. Jyothi, Kunkudu Chettu Thanda, Chalakurthy, Peddavoora Mandal, Nalgonda Dist.-508202, Telangana.
2. **Smt. Pogula Jyothi**, Proprietor, Kunkudu Chettu Thanda, Chalakurthy, Peddavoora Mandal Nalgonda Dist.-508202,Telangana.
3. **Smt. KunreddyNagamani**, W/o. Nagireddy, Guarantor, Haliya Village, Anumula Mandal, Miryalaguda Division, Nalgonda Dist., TS-508377.
4. **Pogula Venkat Reddy** (deceased represented by legal heirs), Guarantor, Pangavanikunta Village, Anumula Manda, Miryalaguda Division, Nalgonda District, Telangana-508377.
5. **Pogula Nagarjuna Reddy,** Guarantor, Pangavenikunta Village, Anumula Manda, Miryalaguda Division, Nalgonda District, Telangana-508377
6. **Smt. Pogula Laxmamma** (Deceased represented by legal heirs), Guarantor, Pangavanikunta Village, Anumula Mandal, Miryalaguda Division, Nalgonda Dist, Telangana-508377
7. **Pogula Jhansi** (Legal heir of Pogula Venkat Reddy), D/o Pogula Jyothi, Kunkudu Chettu Thanda, Chalakurthy, Peddavoora Mandal, Nalgonda Dist.-508202,Telangana
8. **Pogula Sai Mithan Reddy**(Minor) (Legal heir of Pogula Venkat Reddy), Represented by Mother Pogula Jyothi KunkuduChettu Thanda, Chalakurthy, Peddavoora Mandal, Nalgonda Dist. 508202, TS.

Whereas the above Applicant had filed the above OA before The Debts Recovery TribunaL-I at Hyderabad, for recovery of sum of **Rs.35,99,545/-**(Rupees Thirty Five Lakhs Ninety Nine Thousand Five Hundred and Forty Five Only) from the defendants.

Whereas the service of summons / notice could not be effected no. on defendants no. 1,2,3,5,7 and 8 in the ordinary manner to the defendants in the above OA and whereas substituted service has been ordered by this Honourable Tribunal and hence this Notice through paper publication. You are therefore directed to appear before the Honourable Tribunal in person or through a duly instructed Advocate on or before 08.08.2023 at 10:30 a.m. Take notice that in case of default the OA shall be heard and decided in your absence, in accordance to law.

J. V. L. BHARATI (Advocate)
For State Bank of India, ARMB, Hyderabad.

PUBLIC NOTICE

The General Public is hereby informed that our client M/s.Shriram Finance Limited, Valigonda Branch, Yadadri-Bhongir District is dealing with financing business. In the course of business, **Smt. Perumandla Varakumari,W/o. Swamy,** aged about 37 years,Occupation: Business, R/o. Neernemula Village, Ramannapet Mandal,Yadadri-Bhongir District, has approached our client for trade financeand accepted to deposit her title deeds in the respect the property

SCHEDUE OF PROPERTY: All that the Open House Part of Plot in Survey No.13, admeasuring an area of 305 square yards or its equivalent to 255.01 square meters, Situated at Yellareddygudem Village and Grampanchayat, Narketpally Mandal, Nalgonda District and bounded by:-North Plot of J. Naveen Kumar Reddy, South Part of Plot of Paramesh Kotagiri, East 30" Wide Road, West Land of Others, as security for the loan availed by her. If any person or persons having any claim or interest in the above property may approach the undersigned within seven days from the date of this publication or else our client will proceed with the transaction.

M.VANAMA RAJU
ADVOCATE, HYDERABAD
Mobile No.9963874156

BEFORE THE CHAIRMAN, MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL-CUM- V ADDITIONAL DISTRICT JUDGE AT MIRYALAGUDA

O.P. No. 85 Of 2022

BETWEEN
Maimuna Begum ...Petitioner
A N D
Mathamil Selvan & 2 others ..Respondents

To
1) Mathmil Selvan S/o Peryaswamy, Aged: 46 years, R/o H. No.93/7, Venkatachanala pathi Nagar, New Bus Stand, Perembakur town and District Tamilnadu State.
2) A.M. Naveen A.M.Munirathnam S/o A.M. Munirathnam, Aged Major, H.No.5-148, NGO Colony, Putur, Chittor District, A.P. State.

Take notice that the petitioner has filed the above O.P. filed by the petitioner for grant of compensation against you and others. The said O.P. is posted to 26-07-2023 for your appearance. Hence you are hereby directed to appear in person or through advocate before the court on 26-07-2023 at 10-30 A.M., without fail, failing which the matter will be decided against you as per law.

// BY ORDER OF THE COURT //
M. MANOHAR REDDY B.A., LL.B.,
ADVOCATE,MIRYALAGUDA.
Cell: 9000040461.

నిరుపేదలకు అండగా కేసీఆర్ ఫౌండేషన్

- ఫౌండేషన్ చైర్మెన్ కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి

నవతెలంగాణ-నిడమనూరు

నిరుపేదలకు అండగా కేసీఆర్ ఫౌండేషన్ అండగా ఉంటుందని ఆ ఫౌండేషన్ చైర్మెన్ కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం మండలంలోని నారమ్మగూడెం ప్రాథమిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కేసీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో ఆడపిల్లలు ఉన్నత విద్య అభ్యసించి జీవితాన్ని ఉన్నతంగా తీర్చి దిద్దుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఎంపీపీ బైరెడ్డి వెంకటరెడ్డి, పాఠశాల హెచ్ఎం బాబు శ్రీను, అరుణ, జానకిరాము, వెంకటేశ్వర్లు, సీతారాంరెడ్డి, సాయి పాల్గొన్నారు.

నకిరేకల్ వాసికి పీహెచ్‌డీ పట్టా



నవతెలంగాణ-నకిరేకల్

యాదాద్రి భువనగిరి జిల్లాలో భూగర్భ జలాల శుద్ధత పై చేసిన జియోలాజికల్ పరిశోధన లతో నకిరేకల్ పట్టణానికి చెందిన పున్న భరత్‌కుమార్ పీహెచ్‌డీ (పట్టా నెం. 44234)పట్టా అందుకున్నట్లు మంగళవారం తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ జియోలజీ ప్రొఫెసర్ జీ. ప్రభాకర్ ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ హైడ్రాజియాలజికల్ అండ్ జియో ఫిజికల్ ఇన్వెస్టిగేషన్స్ లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో భూ గర్భ జలాల లభ్యత నీటి శుద్ధత అంశాలపై చేసిన పరిశోధనలను ఉస్మానియా ప్రొఫెసర్ల బృందం ధ్రువీకరించి పీహెచ్డీ పట్టా అందచేసినట్లు పేర్కొన్నారు.



రైతులకు పోడు హక్కుపత్రాలు అందించాలని వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడ

సేద్యంలో ఉన్న రైతులకు పోడు హక్కుపత్రాలు అందించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు.మంగళవారం మిర్యాలగూడ వచ్చిన కలెక్టర్‌కు ఆయన వినతిపత్రం అందజేసి మాట్లాడారు.మిర్యాలగూడ మండలం అన్నారం గ్రామపంచాయతీ గద్దగుండుతండాలో పోడు రైతులకు పోడు భూముల హక్కు పత్రాలను అందించాలన్నారు.ఈ గ్రామం రైతులు దాదాపు 20 ఏండ్ల నుండి సేద్యం చేస్తున్న భూములకు రాష్ట్ర ప్రభుత్వం పోడుహక్కు పత్రాలు ఇవ్వలేదన్నారు.వెంటనే రైతులకు పోడుపత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దాదాపు 15, 20 ఏండ్ల నుండి ఇక్కడి రైతాంగం అందుబాటులో ఉన్న అడవి భూములను వ్యవసాయనికి అనుకూలంగా మలుచుకొని వ్యవసాయం చేసుకుంటూ జీవితాలను గడుపుతున్నారని చెప్పారు.ఇలాంటి వారిని గుర్తించి పోడు హక్కు పత్రాలు ఇవ్వాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కొంతమందికి మాత్రమే పోడు హక్కుపత్రాలు ఇచ్చి ఈ గ్రామంలో ఎవరికీ ఇవ్వకపోవడం చాలా అన్యాయమని పేర్కొన్నారు.పోడు హక్కుపత్రాలు ఇవ్వకపోయే సరికి అటవీ అధికారులు వేధింపులకు గురి చేసే అవకాశం ఉందన్నారు. దీనివల్ల రైతాంగం తీవ్రమైన మానసిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే ఈ తండాలో సేద్యం చేస్తున్న భూములను ఎందుకు చేస్తున్నారని అటవీ అధికారులు వేధించడం వలన చాలామంది రైతంగం వ్యవసాయం చేయకుండా ఆ భూములను అలాగే వదిలిపెట్టి పోడుహక్కు పత్రాల కోసం ఎదురుచూస్తూ ఉన్నారని చెప్పారు.మిర్యాలగూడ మండలంలో అనేక గ్రామాల రైతాంగం పోడు వ్యవసాయం చేస్తూ ఉన్నప్పటికీ అలా వ్యవసాయం చేస్తున్న రైతాంగం దగ్గర నుండి దరఖాస్తులు స్వీకరించిన అధికారులు వాటిని ఆన్లైన్ చేయలేకపోవడంతో చాలామంది అన్యాయానికి గురయ్యారన్నారు.ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రవినాయక్,మండల నాయకులు అప్పారావు,కాంతారెడ్డి, విజయ్, బాలు నాయక్, పోడు రైతులు పాల్గొన్నారు.



ఈవీఎం, వీవీ ప్యాట్‌లపై అవగాహన

- కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

జిల్లావ్యాప్తంగా ఆరు నియోజకవర్గాలలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం సంచార ప్రదర్శన (మొబైల్) వాహనాలు ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు.మిర్యాలగూడ పట్టణంలోని 42 వ వార్డు సీతారాంపురం నవజీవన్ హైస్కూల్‌లో గల పోలింగ్ కేంద్రం వద్ద ఈవీఎం మొబైల్ వాహనం వద్ద ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పిస్తున్న తీరును కలెక్టర్ పరిశీలించారు.అనంతరం మాట్లాడుతూ మాట్లాడుతూ నల్గొండ జిల్లావ్యాప్తంగా ఏడు కేంద్రాలలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం, వీవీప్యాట్లపై, ఓటు హక్కు వినియోగంపై అవగాహనా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.కలెక్టరేట్‌లో ఒక కేంద్రం ఏర్పాటు చేయగా మరో ఆరు కేంద్రాలను జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాలలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఒక మొబైల్ వాహనం ఆ నియోజకవర్గ పరిధిలోని ప్రతి పోలింగ్ బూత్ ల వద్ద ఓటు హక్కు వినియోగం ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రం, వివి ప్యాట్లపై అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. ప్రతి 1500 మంది ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని, రెండు కిలోమీటర్ దాటినచో మరో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో పోలింగ్ కేంద్రాలు పెరిగే అవకాశాలు ఉండవచ్చునన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు విధులకు హాజరు కాకపోవడంతో వర్షాకాలంలో గ్రామపంచాయతీలలో పారిశుధ్య సమస్య రాకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకున్నామన్నారు.రోజువారి తాత్కాలిక సిబ్బందిని నియమించి పారిశుధ్య పనులను గ్రామపంచాయతీలలో చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రజా పంపిణీ బియ్యం తీసుకోవడంలో ఎఫ్సీఐ నిరాకరించడం విషయంపై రాష్ట్ర ప్రభుత్వం చర్చలు చేస్తుందని తెలిపారు.ఏరియా ఆసుపత్రిని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆస్పత్రిలో జరుగుతున్న కాన్పుల వివరాలను తెలుసుకున్నారు.కేసీఆర్ కిట్, పోషకాహార పంపిణీ, రోగులకు అందుతున్న వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు.మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఆర్డీవో బి.చెన్నయ్య, తహసీల్దార్ అనిల్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ సందీప్, ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్ సమరద్, ఆర్ఐ శ్యామ్, బీఎల్ఓలు విజయ, గౌసియా తదితరులు ఉన్నారు.

మణిపూర్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి
- వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాలఆధ్వర్యంలో ర్యాలీ

నవతెలంగాణ-మిర్యాలగూడ

శాంతిభద్రతలను కాపాడలేని మణిపూర్ ప్రభుత్వాన్ని తక్షణమే బర్తరఫ్ చేయాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు.వామపక్షాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మణిపూర్ ప్రజలకు సంఘీభావంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.సీపీఐ(ఎం) కార్యాలయం నుండి రాజీవ్‌చౌక్, బస్టాండ్ మీదుగా రైతు బజార్ అంబేద్కర్ విగ్రహం వరకు ప్రదర్శన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణిపూర్‌లో బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉందన్నారు.కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మణిపూర్‌లో రావణ కాష్టం జరుగుతున్న పట్టించుకోలేదని విమర్శించారు.హింసకాండను వివరించేందుకు అక్కడ ప్రతినిధి బృందం ఢిల్లీకి వచ్చి నెల రోజులపాటు ప్రధాని అపాయింట్మెంట్ కోసం ఎదురుచూసినా ఫలితం దక్కలేదన్నారు.మోడీ నిర్లక్ష్యం చేయడం వల్లనే మణిపూర్‌లో ఈ హింసకాండ జరుగుతుందని తెలిపారు. దీనికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాలన్నారు.మహిళలపై అగత్యాలకు పాల్పడిన దుండగులను తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.బీజేపీని వచ్చే ఎన్నికల్లో ఓడించి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వీరపల్లి వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎం) నాయకులు నూకల జగదీష్‌చంద్ర, రవి నాయక్,డా. మల్లు గౌతమ్‌రెడ్డి, భవాండ్ల పాండు, పరుశరాములు, రాగిరెడ్డి మంగా రెడ్డి,తిరుపతి రామ్మూర్తి, పోలేబోయిన వరలక్ష్మి



దామరచర్లలో..

జాతంగి సైదులు, ఎండి అంజాద్,దేశీరాంనాయక్, రాంచంద్రు, పఠాని శ్రీను, బీఎం నాయుడు, సీపీఐ నాయకులు బంటు వెంకటేశ్వర్లు,లింగానాయక్, వస్కులసైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : మణిపూర్ లో హింసను అదుపు చేయలేని ఆ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం వెంటనే రాజీనామా చేయాలని సీపీఐ(ఎం), సీపీఐ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు.ఈ విషయమై పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు.స్థానిక బస్టాండు సమీపంలోని ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా,సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నల్లా వెంకటయ్య,నాయకులు పార్లపల్లి కేశవరెడ్డి, తూంబుచ్చిరెడ్డి,ఎస్ కానక చారి, బిజిలి లింగయ్య ,నల్ల రామస్వామి ,ఉప్పునూతల వెంకటయ్య, కుంభం జయరాములు,గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి,నూనె రామస్వామి, దేపా



మిర్యాలగూడలో..

సుదర్శన్ రెడ్డి, వలమల్ల ఆంజనేయులు, నూనె వెంకటేశ్వర్లు, ఎనిమల నవీన్, పల్లా రంగారెడ్డి,జూలూరి వెంకట్రాములు, బొడ్డుపల్లి అర్జున్, తదితరులు ఉన్నారు.

దామరచర్ల : దామరచర్లలో సీపీఐ(ఎం), ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ప్రధానమంత్రి మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వినోద్ ,సీనియర్ నాయకులు పాపానాయక్,దయానంద్,ఖాజామొయినుద్దీన్, డి.శ్రీనునాయక్, హనుమంతు,పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు

మత్రిగూడ : మండలకేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ యూనియన్ కార్మికులు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయకార్యదర్శి ఏర్పులయాదయ్య, ఊరుపక్క లింగయ్య, వంపుముత్తమ్మ, ఐతపాక పద్మ, పెరమాలమంజుల, ఎడ్ల రమణ, జిల్లా అమృత, ఒట్టి కోటి అంజమ్మ, గ్యార దుర్గమ్మ, దామెర అంజమ్మ, పట్టికల భారతమ్మ, మహిళా కార్మికులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్:మణిపూర్ సంఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మౌనం వీడి, మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు డిమాండ్ చేశారు.మణిపూర్ రాష్ట్రంలో గత ఎనభై రోజులుగా జరుగుతున్న హింసాకాండ, మహిళల నగ్న ప్రదర్శనలు నిరసిస్తూ చిట్యాల మండల కేంద్రంలో మంగళ వారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించి, కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డబుల్ ఇంజన్ సర్కారు లో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.రెండు జాతుల మధ్య జరిగే ఘర్షణలను రాజకీయ లబ్ది పొందేందుకు బీజేపీ ప్రయత్నాలు చూసి యావత్ ప్రపంచం ఆశ్చర్యానికి లోను అయ్యిందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి అరూరి శ్రీను, మండల నాయకులు శీలా రాజయ్య,రుద్రారపు పెద్దులు, గుడిసె లక్ష్మినారాయణ,అక్కెనపల్లి నాగయ్య జొర్రిగల వెంకన్న,పంది నరేష్, వివిధ ప్రజా సంఘాల నాయకులు ఐతరాజు యాదయ్య, కోనేటి రాములు, లోడె విష్ణుమూర్తి, రుద్రవరం మహేష్,జిట్ట స్వామి, రమేష్, కిరణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో...మణిపూర్ రాష్ట్రంలో మహిళలపైలైంగిక దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించడంతోపాటు మణిపూర్ రాష్ట్ర ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ డిమాండ్ చేశారు. చిట్యాల మండల కేంద్రంలో సోమవారం ఐద్వా ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదివాసీ మహిళలను నగ్నంగా ఊరేగించి లైంగిక దాడికి పాల్పడిన నిందితులను ఉపేక్షించకూడదన్నారు. ఈ విషయంలో కేంద్రంలోని మోడీ సర్కార్ మణిపూర్ లోని బీజేపీ ప్రభుత్వం మహిళలకు ఇచ్చే విలువ తేటతెల్లమైందని విమర్శించారు. 80 రోజులుగా మణిపూర్ రాష్ట్రంలో రెండు జాతుల మధ్య ఘర్షణ పెట్టి ,మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడుతూ మహిళలపై దాడులు దౌర్జన్యాలు చేయడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు రేమిడాల వనజ, పాల యాదమ్మ, అండాలు, లక్ష్మి, సరస్వతి ,మల్లమ్మ, యాదమ్మ రమాదేవి, ఇందిరా, జాన్సీ, లత సరస్వతీ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ :మణిపూర్ రాష్ట్రంలో మహిళలపై జరిగిన దాడులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న బీజేపీ ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల డిమాండ్ చేశారు. మంగళవారం ఆ పార్టీఆధ్వర్యంలో స్థానిక మెయిన్ సెంటర్ లో మణిపూర్ ఘటనను నిరసిస్తూ ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం నిరంకుశ పాలన కొనసాగిస్తుందని విమర్శించారు. ఆ రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని వాపోయారు మణిపూర్ ఘటన దేశాన్ని ప్రపంచాన్ని నివ్వెర పోయేలా చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై దాడులకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు, పట్టణ కార్యదర్శి ఒంటెపాక వెంకటేశ్వర్లు, మాజీ



నకిరేకల్‌లో...

ఎంపీపీ మర్రి వెంకటయ్య, కేతపల్లి మండల కార్యదర్శి లూర్దు మారయ్య, మండల కమిటీ సభ్యులు చెన్నబోయిన నాగమణి, బహు రోజు ఇందిరా, వంటెపాక కృష్ణ, సాకుంట్ల నరసింహ, ప్రతినిధులు గురిజ స్వరూప, శోభా పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి :మాణిపూర్ ఆదివాసుల, గిరిజన మహిళలపై జరుగుతున్నమరణ కాండాలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం), ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో నిరసన ర్యాలీ చేపట్టి మోడీ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆపార్టీ జిల్లా కమిటీ సభ్యులు శ్రీరామోజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారతదేశ సంస్కృతిని , మహిళల ఆత్మ గౌరవాన్ని మంటగలిపిన మాణిపూర్ సంఘటన కు బాధ్యత వహిస్తూ ప్రధానమంత్రి మోడీ పదవి నుంచి తొలగిపోవాలని డిమాండ్ చేశారు. మాణిపూర్ ముఖ్యమంత్రిని అరెస్టు చేయాలని ,ప్రజాస్వామ్య వాదులంతా ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి చెరుకు పెద్దు లు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చింతపల్లి బయన్న, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్ కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు దండు రవి వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి దండు నాగరాజు మంద గోపాలు మహిళలు కలమ్మ, సుజాత, నిర్మల, వనజాత తదితరులు పాల్గొన్నారు.

బీటెక్ విద్యార్థి ఆత్మహత్య..!

- విషాధంలో కుటుంబం

నవతెలంగాణ-మిర్యాలగూడ



బిటెక్ చదువుతున్న విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం కాగా కుటుంబసభ్యులు శోకసంద్రంలో మునిగి పోయారు.ఘటన జరిగి వారం అవుతున్నప్పటికి వైజాగ్ బీచ్‌లో ఆత్మహత్య చేసుకున్నట్లు మృతదేహం వెలికితీసిన అనంతరం నిర్ధారణ అయింది. మిర్యాలగూడ మండలం వాటర్‌ట్యాంక్‌తండాకు చెందిన బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ధనావత్ కార్తీక్ (20) ఈనెల 17న సంగారెడ్డి ఐఐటీ కళాశాల నుండి అదృశ్యమయ్యాడు.ఈనెల 17న సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ నుండి బయలదేరి 18న వైజాగ్ రైల్వేస్టేషన్ వరకు వెళ్లినట్లు సీసీపుటేజీలో ఆధారాలున్నాయని అక్కడ బేకరీ, బీచ్‌లలో తచ్చాడినట్లు అనంతరం సెల్‌ఫోన్ స్విచ్ఛాప్ కావడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా ఏడుస్తు న్నారు.మిర్యాలగూడ మండలం వాటర్‌ట్యాంక్‌తండాకు చెందిన కార్తీక్ మరణం పలువుర్ని కంటతడి పెట్టించింది.ఐఐటీ చేసి కుటుంబాన్ని చూసుకుంటాడని భావించిన కొడుకు మరణించాడని తెలుసుకున్న తల్లిదండ్రుల, నాయనమ్మ, తాతయ్య, బంధువుల రోదనలతో గ్రామంలో విషాదఛాయలు అలుము కున్నాయి.కుటుంబసభ్యులను పరామర్శించిన వారిలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మెన్ నల్లమోతు సిద్దార్థ, బంజారా ఉద్యోగుల సంఘం జిల్లాఅధ్యక్షుడు మలో దశరథ్‌నాయక్, సీపీఐ(ఎం) నాయకులు మల్లేష్, వీరేపల్లి వేంకటేశ్వర్లు, రవినాయక్, మాజీ సర్పంచ్ బాద్యానాయక్, బాబు నాయక్, ప్రధానోపాధ్యాయులు వెంకన్ననాయక్, ఉపాధ్యాయులు గోపి, మక్లా,సత్య నారాయణ, సర్పంచ్ రాంచందర్ నాయక్, ఉపాధ్యాయులు శంకర్‌నాయక్, శంకర్, కేజీబీవీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్తీక్ మరణం విచాకరం

చేతికి అందిన కుమారుడు, ఐఐటీ చేసి పేరు ప్రఖ్యాతులు తెచ్చి కుటుంబాన్ని ఆదుకుంటాడని ఆశించిన తల్లిదండ్రుల ఆశలు నీరుగార్చే కానరాని లోకాలకు వెళ్లిన కార్తీక్ మరణం విచారకరమని బంజారా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మాలోతు దశరథ్‌నాయక్ అన్నారు. అపజయమే విజయానికి దోహదం అని, విద్యార్థులు మానసిక స్థైర్యాన్ని కోల్పోవద్దని సూచించారు. అపజయం ఆత్మహత్యలకు పరిష్కారం కాదని, ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లి సాధించుకోవాలని సూచించారు.

అత్యంత వెట్టిచాకిరి జీపీ కార్మికులదే

- మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలి
- చేనేతకార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంజి మురళీధర్

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

గ్రామాలలో అత్యంత వెట్టి చాకిరికి గురైన వారు ఎవరైనా ఉన్నారంటే అది గ్రామపంచాయతీ కార్మికులేనని వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంజి మురళీధర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లగొండ ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె మంగళవారానికి 20వ రోజుకు చేరుకున్నది. ఈ సందర్భంగా సమ్మె కు మద్దతు తెలిపి అనంతరం మాట్లాడారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26వేలు ఇవ్వాల కోరారు.. గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండా వెంకన్న, రైతు సంఘం మండల



కార్యదర్శి కుర్తాల భూపాలు, కెవిపిఎస్ మండల కార్యదర్శి బొల్లు రవీంద్ర కుమార్, గీత కార్మిక సంఘం జిల్లా నాయకులు ఉప్పల గోపాలు, చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు కర్నాటి శ్రీరంగం లు తమ సంపూర్ణ మద్దతును తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కాశీ మల్ల రాములు, పోలే సత్యనారాయణ జేఏసీ జిల్లా కార్యదర్శి పోతేపాక వినోద్ కుమార్, ఎల్లేష్, రేణుక, నాగమణి, సైదులు, సూరయ్య, యాదయ్య, భద్రయ్య కళావతి, లింగమ్మ, సైదమ్మ, సమీనా, కిరణ్, లక్ష్మయ్య, రాంబాబు, పాండు, నవనీత తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల జిల్లా అధికారిని సస్పెండ్ చేయాలి

నవతెలంగాణ-అడవిదేవులపల్లి

కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల జిల్లా అధికారిని సస్పెండ్ చేయాలని నల్గొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ డిమాండ్ చేశారు.ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన సంఘర్షణ సైకిల్ యాత్ర మంగళవారం మండలకేంద్రానికి చేరుకుంది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని కేజీబీవీ పాఠశాలకు నూతన భవనాన్ని త్వరగా ప్రారంభించాలన్నారు.ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో 70శాతం నోట్‌బుక్స్ వచ్చినా స్వయంగా ఎంఈఓ చెప్పిన విద్యార్థులకు పంచకుండా విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వహిస్తున్న నల్గొండ జిల్లావ్యాప్తంగా ఉన్న ఎస్ఓలపై _ కలెక్టర్ ప్రత్యేకమైన కమిటీ వేయాలని సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు.కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో ఉన్న అవినీతి, అక్రమాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. తక్షణమే నల్గొండ జిల్లా కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలల జిల్లా అధికారి జీసీడీఓను సస్పెండ్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర సైదానాయక్, లక్ష్మణ్,రమేష్, శివ, శ్రావణ, జగన్, స్వామి,తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

దామరచర్ల :ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న సంఘర్షణ సైకిల్ యాత్ర బృందం దామరచర్ల కుచేరుకుంది.ఈ సందర్భంగా ఆ బృందానికి మండల కమిటీ సభ్యులు , ప్రజాసంఘ బాధ్యులు ఘనంగా స్వాగతం పలికారు. సైకిల్ యాత్ర బృందం మండల కేంద్రంలోని విద్యాసంస్థలను యాత్ర బృందం పరిశీలించిన అనంతరం నల్లగొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ , కంభంపాటి శంకర్ మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తామని మాయమాటలు చెప్పి పేద విద్యార్థులను మోసం చేసిందన్నారు. జిల్లా వ్యాప్తంగా విద్యారంగ సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా ఉన్నాయని అన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి దామరచర్ల గిరిజన బాలుర వసతి గృహాన్ని సొంత భవనం నిర్మించాలన్నారు.పెరుగుతున్న ధరలకనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి మండలానికి మండల విద్యాధికారి నియమించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకుంటే భవిష్యత్‌లో కలెక్టరేట్, ప్రగతి భవన్ ముట్టడి నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యుడు శ్రీనునాయక్, జిల్లా సహాయకార్యదర్శి కుర్ర సైదానాయక్, బూడిద వెంకటేష్, రమేష్ , లక్ష్మణ్,జగన్, దామరచర్ల మండల కార్యదర్శి వీరన్ననాయక్, సైకిల్ యాత్రబృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు



దామరచర్లలో...



అడవిదేవులపల్లిలో..

నార్కట్‌పల్లి ఆర్టీసీ బస్‌డిపోకు పూర్వ వైభవం తెస్తాం

- కేసీఆర్ పథకాలన్నీ ఎన్నికల తైలాలే..
- రాష్ట్రంలో మూడు దఫాలుగా పంటలు పండిస్తే ..
- రైతుబంధు రెండుసార్లు ఎందుకు..? మూడో విడత కూడా ఇవ్వండి.!
- కాంగ్రెస్ క్యాంపెయినర్, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కట్‌పల్లి ఆర్టీసీ బస్ డిపోను, డిపో పరిధిలో ఉన్న భూములను అన్యాక్రాంతం కాకుండా అడ్డుకుంటామని ఆగస్టు 11 తర్వాత పార్లమెంట్ సమావేశాలు ముగియగానే ఆర్టీసీ ఎండి సజ్జనర్ తో రివ్యూ సమావేశం నిర్వహించి డిపోకు పూర్వ వైభవం తీసుకొస్తామని కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపినర్ భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నార్కట్ పల్లి వివేర హొటల్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బి ఆర్ఎస్ నాయకులు ఆర్టీసీ స్థలాలను లీజుకు తీసుకొని ఫంక్షన్ హాల్ , షాపింగ్ మాల్ కట్టించి సొమ్ము చేసుకునేందుకు ప్రయత్నాలు చేశారని వారి కుట్రలను ఆర్టిసి ఎండి దృష్టికి తీసుకెళ్లి వాటిని నిర్వీర్యం చేసినట్లు ప్రకటించారు. తాను రాజకీయ జీవితంలో ఉన్నంతకాలం నార్కట్ పల్లి ఆర్టీసీ డిపోను ఎత్తివేసే ప్రసక్తే లేదని గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్నప్పుడే ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆర్టీసీని క్రమబద్దీకరణ క్రమంలో డిపోను ఎత్తివేసేందుకు ప్రయత్నం చేయగా ఆనాడే తాను అడ్డుకున్నానని నార్కట్ పల్లికి ఆర్టీసీ బస్ డిపో గుండెకాయ అని పేర్కొన్నారు. రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో నిజాం కాలం నాటి నార్కట్ పల్లి ఆర్టీసీ డిపో లో బస్సుల సంఖ్యను పెంచి పూర్వం తీసుకొస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలన్నీ ఎన్నికల తైలాలేనని అన్నారు. దళిత, బీసీ, మైనార్టీ బంధులు కూడా బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులకు పార్టీ ముఖ్య నాయకులకు ఇస్తున్నారు తప్ప సామాన్య ప్రజలకు ఇచ్చేది లేదన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో 2,20 కోట్లకు 1. 60 కోట్లు స్కామ్ జరిగింది.అక్కడ ఎన్నో ధర్నాలు, సమ్మెలు జరిగాయి.పట్టించు కునే నాధుడే లేడన్నారు. రైతులు సంవత్సరంలో 3 పంటలు పండిస్తున్నారు అంటున్న సీఎం కేసీఆర్ ఆ రైతులకు 3 సార్లు రైతు బంధు ఇవ్వాలన్నారు. తాను బండ సోమవారం భువనగిరి మండలం సబ్ స్టేషన్ పోక ముందు 10గంటల కంటే తెలంగాణలో ఎక్కడ లేదు 24 గంటల కరెంటు జిల్లాల్లో లేదు అని అక్కడి ఆపరేటర్ బాలనర్సింహ చెప్పాడు.10 గంటల కరెంటు కూడా లేదు నేను లాగ్ బుకులు చూసాక తెలిసిందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఆ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రవీందర్, రాష్ట్ర నాయకులు వేదాసు శ్రీధర్, పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉ షయ్య, ఎంపీటీసీ కొంపల్లి సైదులు, సర్పంచులు మాదాసు చంద్రశేఖర్, మల్లేష్, నాయకులు ఐ తరాజు యాదయ్య, వడ్డే భూపాల్ రెడ్డి, శ్రీపతి గణేష్, భరత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



వెంకన్న కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల పట్టణానికి చెందిన ఆర్ఎంపీ చిత్రం వెంకన్న కుటుంబానికి ఉమ్మడి నేరేడుచర్ల మండల ఆర్ఎంపీలు రూ.50 వేల ఆర్థికసాయాన్ని మంగళవారం కుటుంబసభ్యులకు అందజేశారు. ఇటీవల కాలంలో ఆర్ఎంపి వెంకన్న గుండెపోటుతో మరణించారు. స్థానిక ఆర్ఎంపీ భవనంలో వెంకన్న సంతాప సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నేరేడుచర్ల,పాలకవీడు మండలాల ఆర్ఎంపీలు వెంకన్న చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల,పాలకవీడు మండలాల ఆర్ఎంపీల సంఘం కన్వీనర్ కే.వెంకన్న, నేరేడుచర్ల అధ్యక్షులు సీహెచ్.ఉపేందర్,ప్రధాన కార్యదర్శి బి.సైదులు,పాలకవీడు మండల అధ్యక్షులు ఎం.పిచ్చయ్య, ప్రధాన కార్యదర్శి కే.జానయ్య పాల్గొన్నారు.

మత్స్య శాఖ సంఘం ఎన్నికలు వాయిదా

నవతెలంగాణ-గరిడేపల్లి

మండలంలోని తాళ్లమల్కాపురం గ్రామంలో మత్స్య సంఘం ఎన్నికలు వాయిదా పడినట్లు ఎన్నికల అధికారి కృష్ణ మంగళవారం తెలిపారు.తాళ్లమల్కాపురం గ్రామం లో మత్స్య సంఘంలో 131 ఓట్లు ఉన్నాయని, బుధవారం సంఘానికి ఎన్నికలు జరగాల్సి ఉండగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు తాజాగా ఎన్నికలు వాయిదా వేశామని ఎన్నికల అధికారి ప్రకటించారు.సంబంధిత ప్రొసిడింగ్ కాపీని గ్రామపంచాయతీ కార్యాలయంలో నోటీస్ బోర్డులో పెట్టినట్లు తెలిపారు.ఎన్నికలు జరిగే సమయాన్ని త్వరలో జిల్లా అధికారులు ప్రకటిస్తారని తెలిపారు.

మణిపూర్ మారణహోమంపై ప్రధాని రాజీనామా చేయాలి



నవతెలంగాణ-సూర్యాపేట

మణిపూర్ రాష్ట్రంలో 83 రోజులుగా మారణహోమం జరుగుతున్నదని, వందల మంది ఆదివాసి తెగలు, ఇతర ప్రజలు హత్యలకు గురిచేస్తూ మహిళలను నగ్నంగా ఊరేగిస్తూ సామూహిక అత్యాచారానికి పాల్పడుతూ భారతావని సిగ్గుతో తలదించుకునే విధంగా జరుగుతున్నా కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఆ రాష్ట్రంలో శాంతిని నెలకొల్పడంలో విఫలమవ్వడానికి బాధ్యత వహిస్తూ ప్రధాని మోడీ తన పదవికి రాజీనామా చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లునాగార్జున్‌రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.ఆయా పార్టీల పిలుపులో భాగంగా మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న దాడులు, హత్యలు, లైంగికదాడులను వ్యతిరేకిస్తూ శాంతిని నెలకొల్పాలని డిమాండ్ చేస్తూ మంగళవారం స్థానిక రాఘవ ప్లాజా నుండి వాణిజ్య భవన్ సెంటర్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ
మణిపూర్ రాష్ట్రంలో వందలకొద్దీ హత్యలు, మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నందున ఇంటర్నెట్ సేవలు నిలిపివేయాల్సి వచ్చిందని స్వయాన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యాఖ్యానించడం ఆ రాష్ట్రంలో బీజేపీ పాలన వైఫల్యానికి నిదర్శమన్నారు. ఆదివాసీ మహిళ అయినటు వంటి రాష్ట్రపతి, దేశ అత్యున్నత న్యాయ స్థానమైన సుప్రీంకోర్టు తక్షణం జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం ప్రధాని నరేంద్రమోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు,మట్టిపల్లి సైదులు, కోటగోపి, సీపీఐ జిల్లా కార్యదర్శివర్గసభ్యులు మేకల శ్రీనివాస్, ధూళిపాళ్ల ధనుంజయనాయుడు, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ధనియాకుల శ్రీకాంత్,వేల్పుల వెంకన్న,కొప్పుల రజిత, మేకనబోయిన సైదమ్మ, వీరబోయిన రవి, మేకన పోయిన శేఖర్, చిన్నప్పంగ నరసయ్య,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎల్లవుల రాములు, అనంతుల మల్లేశ్వరి, జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, ఉస్టెల నారాయణరెడ్డి, ఎల్లావుల రమేష్, దేవర మల్లేశ్వరి, మండవ వెంకటేశ్వర్లు, ఎల్లాంల యాదగిరి, జిల్లా కౌన్సిల్ సభ్యులు బూర వెంకటేశ్వర్లు, ఎస్కె.లతీఫ్, సారెడ్డి పాపిరెడ్డి, చింతిరాల రవి, నిమ్మల ప్రభాకర్, సీపీఐ(ఎం) నాయకులు మందడి రాంరెడ్డి, వల్లపుదాసు సాయికుమార్, మామిడి సుందరయ్య, బచ్చలకూరరాంబాబు, యాతాకుల ప్రవీణ్, బానోత్ వినోద్ నాయక్,నంద్యాల కేశవరెడ్డి, నారాయణ,వీరారెడ్డి, గట్టుపల్లి సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మునగాల : మణిపూర్‌లో జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు, హింసకాండకు వ్యతిరేకంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మంగళవారం మునగాలలో నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా అధ్యక్ష,ఉపాధ్యక్షులు బుర్రి శ్రీరాములు,దేవరం వెంకటరెడ్డి మాట్లాడారు.మూడు నెలలుగా మణిపూర్ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కుకీ గిరిజన తెగలవారిపై దాడులు,దౌర్జన్యాలు, హింసకాండను కొనసాగించడం సభ్యసమాజం తలదించుకునే విధంగా వుందన్నారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు వట్టెపు సైదులు, డీవైఎఫ్ఐ మండలకార్యదర్శి గడ్డం వినోద్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పి.వెంకన్న,మండవ శేషు, గోపాల్, సత్యం, నారాయణ, మల్లయ్య, పాల్గొన్నారు.

నూతనకల్: మణిపూర్ రాష్ట్రంలో 83 రోజులుగా ఆదివాసి తెగలు, మహిళలను నగ్నంగా ఊరేగిస్తూ సామూహిక అత్యాచారానికి పాల్పడుతున్న తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మణిపూర్ రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి డిమాండ్ చేశారు.సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ పిలుపులో మేరకు హత్యలు, లైంగికదాడులను వ్యతిరేకిస్తూ నిరసన వ్యక్తం చేశారు.ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు బొజ్జ శ్రీను, బత్తుల సోమయ్య, నాయకులు కుసు బాలకృష్ణ, దాసరిరవి, సామవెంకటరెడ్డి, పోలేపాక నగేష్, గజవెల్లి కృష్ణారెడ్డి, పోలేపాక శ్రీను, పంతంవెంకన్న, బొజ్జ ముత్తయ్య, పంతం వెంకయ్య, బొజ్జ నాగయ్య పాల్గొన్నారు.



కోదాడరూరల్: మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న దాడులు దౌర్జన్యాలపై కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలని లేనట్లయితే ప్రజా ఉద్యమాలు చేస్తామని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మిట్ట గనుపుల ముత్యాలు డిమాండ్ చేశారు.ఈ విషయమై పట్టణంలో సీపీఐ(ఎం),ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై నిరసన తెలిపారు.రాస్తారోకో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) టౌన్ కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాస్, నక్కగోపి, ప్రజాసంఘాల నాయకులు ఇటికాల శేషయ్య, గంటెలశ్రీను, బాబు, వెంకన్న, గురుస్వామి, రాముడు, రమేష్,రామారావు,తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌టౌన్: మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న మారణహోమాన్ని వెంటనే నిలువరించాలని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు డిమాండ్ చేశారు.పట్టణంలోని ప్రధాన రహదారిపై పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం,మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మకొమ్మ యోనా, చిన్నం వీరమల్లు, జక్కుల వెంకటేశ్వర్లు, ఎలక సోమయ్యగౌడ్, కౌన్సిలర్ వట్లానపు త్రివేణి, పాశవెంకటనారాయణ,సొసైటీ డైరెక్టర్ లక్ష్మీ, దోసపాటి రాధ,సాంబయ్య,మండలకమిటీ సభ్యులు పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, మాధవరావు, ఆవుల సైదులు, శ్రీనివాసరావు, జడ కోటమ్మ రేపాకలవరలక్ష్మీ ఇందిరాల ఆదిలక్ష్మీ, పూసపాటి ఆదిలక్ష్మీ, కుర్రి నాగమణి,కుర్రిలక్ష్మి,పాశంవీరబాబు, చింతకాయల సీతయ్య, పంగకృష్ణ, ములకలపల్లి శ్రీను, చింతకాయలశ్రీను, అబ్రహం, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

మేళ్ళచెర్వు : మండల కేంద్రంలో సీపీఐ(ఎం), ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో చేశారు. ఈసందర్భంగా వట్టెపు సైదులు మాట్లాడుతూ మహిళలపై అత్యాచారానికి పాల్పడిన ద్రోహులను వెంటనే శిక్షించాలని లేకపోతే పెద్దఎత్తున రాస్తారోకో చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వట్టెపు సైదులు, నాయకులు పాలేలి వెంకటేశ్వర్లు, గుండు సైదులు, గురవయ్య, శంభయ్య, భాషా, నరేష్ పాల్గొన్నారు.

పెన్‌పహాడ్: మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని వెంటనే బర్తరఫ్ చేయాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి రణపంగ కృష్ణ డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఈ సమావేశంలో పార్టీ మండల కమిటీ సభ్యులు మాజీ ఎంపీటీసీ నెమ్మాదిలక్ష్మి ప్రజా గాయకుడు బాదే నర్సయ్య, శ్రీనివాస్, వెంకన్న, నర్సయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

మృతి చెందిన కార్మికుని కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

నవతెలంగాణ-సూర్యాపేట

మేళ్లచెర్వు మండలకేంద్రంలోని మైహోమ్ సిమెంట్ పరిశ్రమలో మంగళవారం జరిగిన ప్రమాదంలో మృతి చెందిన కార్మికుని కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గసభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.మృతి చెందిన కార్మికులను యాజమాన్యం వారి స్వస్థలాలకు పంపించాలని కోరారు.ఆ కంపెనీలో పనిచేస్తున్న వలస కార్మికులకు వలస కార్మిక చట్ట ప్రకారం సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పరిశ్రమల యజమానులు వలస కార్మికులకు అతి తక్కువ జీతాలు చెల్లిస్తూ ఎక్కువ గంటలు పని చేయిస్తూ శ్రమ దోపిడీ చేస్తున్నారని పేర్కొన్నారు.వలస కార్మిక చట్టాలను తుంగలో తొక్కి వారికి కనీస వసతులు కూడా కల్పించడం లేదని విమర్శించారు.పని ప్రదేశాలలో సరైన రక్షణ చర్యలు తీసుకోక పోవడంతో ప్రమాదం చోటుచేసుకుందని పేర్కొన్నారు.భవిష్యత్‌లో ప్రతి పరిశ్రమలో రక్షణ చర్యలు చేపట్టి కార్మికుల ప్రాణాలు కాపాడాలని కోరారు.



రాజును పరామర్శించిన కళాశాల అధ్యాపక బృందం

నవతెలంగాణ-తిరుమలగిరి

నవతెలంగాణ తిరుమలగిరి మండలవిలేకరి, శ్రీ రాఘవేంద్ర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నెల్లుట్ల రాజు తండ్రి నెల్లుట్ల సోమయ్య 8 రోజుల కింద విద్యుద్ఘాతంతో మృతి చెందగా మంగళవారం మద్దిరాల మండలకేంద్రంలోని తన స్వగృహంలో రాజును తిరుమలగిరి మండల కళాశాల అధ్యాపకులు పరామర్శించారు.మృతుడు నెల్లుట్ల సోమయ్య చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో శ్రీ రాఘవేంద్ర జూనియర్ కళాశాల కరస్పాండెంట్ తీగుల్ల శ్రీనివాస్, అధ్యాపకులు సంగేపాక ప్రభాకర్, దురుసోజు ఉపేందర్, వీరన్న, సైదులు, సురేందర్ నాయుడు, రామ్మూర్తి అదేవిధంగా అధ్యాపకులు సంపత్, అశోక్, నరేష్, కుమార్, రమేష్, నాగ చారి రాజు సోదరులు నవీన్, నటరాజు, సాగర్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



పాఠశాల నూతన భవనం నిర్మాణం కోసం ప్రత్యేక చొరవచూపాలి

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి గ్రామంలో కల్వర్టు పనులను వేగంగా పూర్తి చేయాలని పంచాయతీరాజ్ డీఈ మనోహర్, వార్డు కౌన్సిలర్ బచ్చలికూరి శ్రీనివాసులు అన్నారు.పిల్లలమర్రి చెరువు అలుగు నుండి విడుదలయ్యే నీటితో రాకపోకలకు ఇబ్బంది జరిగే ప్రదేశాన్ని సందర్శించారు. గ్రామ రైతులతో పాటు సమీప గ్రామాలకు అలుగు పొంగి పొరలే సమయంలో రాకపోకలకు ఇబ్బంది జరుగుతున్న విషయాన్ని మంత్రి జగదీశ్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి పనులు ప్రారంభించాలని ఆదేశించామన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ కాంట్రాక్టర్ జలీల్, నాయకులు రాపర్తి మహేష్‌కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.



ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతి అందజేత

నవతెలంగాణ-నూతనకల్

పదో తరగతి వార్షిక పరీక్షా ఫలితాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదును అందజేయడం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ దామర శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో .2022-23 విద్యా సంవత్సరం పాఠశాలలో పదవ తరగతిలో ప్రథమ, ద్వితీయ గ్రేడ్ లు సాధించిన వారికి నగదు పురస్కారాలు అందజేశారు.స్థానికుడు పులిపాటి సత్యనారాయణ జ్ఞాపకార్థం వారి సోదరుడు పులిపాటి దామోదర్ ఫస్ట్ గ్రేడ్ పొందిన భవిష్యకు రూ.10 వేలు, సెకండ్ గ్రేడ్ సాధించిన సాత్విక, అభినయ్, శృతికి ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున మొత్తం రూ.25 వేలు అందజేశారు.ఈ కార్యక్రమం లో విద్యాకామిటీ చైర్మన్ కళమ్మ, పులిపాటి సాకేత్ ,మహమూద్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



ఆధునీకరిస్తున్న రైస్ మిల్లులు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న పారిశ్రామిక విధానాల వల్ల , వ్యవసాయానికి ఇస్తున్న ప్రాధాన్యత వల్ల నేడు రైస్ మిల్లులు ఆధునీకరింపబడుతున్నాయని నియోజకవర్గ కార్మిక సంఘం అధ్యక్షుడు పచ్చిపాల ఉపేందర్ అన్నారు.మంగళవారం పట్టణంలో ఆధునీకరిస్తున్న రైస్‌మిల్లు పనులను ఆయన పరిశీలించిన అనంతరం మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం, 24 గంటల విద్యుత్ సౌకర్యం వల్ల అటు మిల్లర్లకు ఇటు కార్మికులకు ఇరువురికి కూడా ఉపయోగకరంగా ఉందన్నారు.గతేడాది ఆయకట్టు ప్రాంతంలో రెండు పంటలు పండడం, మంచి దిగుబడి రావడంతో రైస్ మిల్లులకు గిరాకీ పెరిగిందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ప్రోత్సాహకాలను మిల్లర్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకుడు చింతకాని మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ అభివృద్ధి కృషిచేస్తా

హుజూర్‌నగర్‌రూరల్ : గ్రంథాలయ అభివృద్ధికి తన వంతు కృషిచేస్తానని ఎన్ఆర్ఐ సాముల జైపాల్‌రెడ్డి అన్నారు.మంగళవారం మండలపరిధిలోని వేపలసింగారం గ్రామంలో ఉన్న గ్రామీణ గ్రంథాలయం శిథిలావస్థకు చేరుతుందని సర్పంచ్ అన్నెం శిరీష కొండారెడ్డి, గ్రామవాసి అయిన సాముల జైపాల్‌రెడ్డి తెలపగా ఆయన సానుకూలంగా స్పందించారు. గ్రంథాలయ అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు.అనంతరం ఆయన్ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సోమవరపు వీరనరేష్ ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



గడువులోపల లక్ష్యాలను సాధించాలి

• అడిషనల్ కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

నవతెలంగాణ-గరిడేపల్లి

మండలంలోని పొనుగోడు గ్రామంలో గడువులోపల లక్ష్యాలను సాధించాలని అడిషనల్ కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అధికారులకు సూచించారు మండలంలోని పొనుగోడు గ్రామంలో మంగళవారం ఇంకుడు గుంతలను పాఠశాల పరిసర ప్రాంతాలను ఆయన పరిశీలించారు స్వచ్ఛ సర్వేక్షణ గ్రామీణ పథకానికి ఎంపిక అయిందని తెలిపారు జిల్లాలో ఎంపికైన గ్రామంలో స్వచ్ఛ సర్వేక్షణ గ్రామీణ కింద చేపట్టే పనులు లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలని కోరారు.ఈ పథకం కింద గ్రామంలో 857 ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టుగా తెలిపారు.వీటిలో మూడు విభాగాలుగా వేరుపాట్లు చేశారు గ్రామంలో బోరు బావులను చోటా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం మురికి కాలువలు చివరన ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.దీంతో పాటు పాఠశాలలో గోఫర్ గ్యాస్ ఏర్పాటు చేసి దాని ద్వారా మధ్యాహ్న భోజనం పథకానికి వినియోగించడం లాంటివి చేపడుతున్నారు.ఇప్పటివరకు 211 ఇంకుడు గుంతలు పూర్తయినట్లుగా అధికారులు కలెక్టర్‌కు వివరించారు .గోబర్ గ్యాస్ నిర్మయం కూడా పూర్తయ్యాయన్నారు.కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాలను ఎంపిక చేసిన గ్రామాలలో పూర్తి చేసి నివేదిక అందిస్తే కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక బృందం వచ్చే నెల మొదటి వారంలో పర్యటించి వారు సంతృప్తి వ్యక్తం చేస్తే సంబంధింత గ్రామం వివరాలను కేంద్ర ప్రభుత్వానికి వివరాలను అందిస్తారు అక్కడ దేశ వ్యాప్తంగా అందిన గ్రామాలు వివరాలను బట్టి జాతీయ ఉత్తమ గ్రామపంచాయతీగా ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సరైన సమయంలో ఇచ్చిన లక్షణాలను పూర్తిచేస్తే ఉత్తమ గ్రామపంచాయతీగా ఎంపికయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ సుందర్‌కిరణ్‌కుమార్, ఏపీడీ పెంటయ్య, ప్రత్యేక అధికారి సంతోష్, ఎంపీడీఓ వనజ, ఏపీఓ మౌలానా, ఏపీఓ సురేష్,గ్రామ సర్పంచ్ జోగుసరోజినిపిచ్చిరెడ్డి, పంచాతీయ కార్యదర్శులు పాల్గొన్నారు.



న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలి

• కౌలు రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి అన్నెం పాపిరెడ్డి

నవతెలంగాణ-కోదాదరూరల్

గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని కౌలు రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి అన్నెం పాపిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మెకు సంఘీభావం తెలియజేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు సోమపంగు రాధాకృష్ణ, గ్రామపంచాయతీ కార్మికుల సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి లింగయ్య, మండల అధ్యక్షులు ముత్తయ్య, కరీం, కొండలు, రామారావు,నరేష్, చందు, శీను, బాబు, నాగరాజు, లాజరు ,సైదులు, పాల్గొన్నారు.

ఆత్మకూర్‌ఎస్ : మండలకేంద్రంలో జీపీ కార్మికులు సమ్మె నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తన్నీరు వెంకన్న,బండారు సైదులు బొడ్డు పీటర్, మాతంగి నాగయ్య,నాయిని శ్రీశైలం, అశోక్ పవన్ ,శ్రీను ,అంజయ్య, వెంకటేష్ ,లక్ష్మణ్ ,రమేష్, వెంకన్న, జలంధర్,ఎల్లయ్య, మధు యాదగిరి,నాగన్న, శ్రీను,భిక్షం పాల్గొన్నారు.

మునగాల: గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని సీపీఐ(ఎం) మండలకార్యదర్శి చందా చంద్రయ్య డిమాండ్ చేశారు.జీపీ కార్మికులు సమ్మె నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, గ్రామపంచాయతీ కార్మికుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండారు గుర్వమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఎల్.నాగార్జున, రాజేష్, గోపయ్య,రమేశ్, ముత్తయ్య, భిక్షం, రాజు, సీతారాములు, కుమారి, రేణుక, వెంకన్న పాల్గొన్నారు.

లోతట్టు ప్రాంతాల్లో నీటి నిల్వలు లేకుండా చూడాలి

• కలెక్టర్ యస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వలన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు అలాగే ఆస్తి నష్టం జరగకుండా ప్రత్యేక అధికారులు, ఇరిగేషన్ శాఖ అధికారులు, మండల స్థాయి అధికారులు ప్రజలను అప్రమత్తం చేస్తూ అందుబాటులో ఉండాలని కలెక్టర్ యస్.వెంకట్రావు ఆదేశించారు.మంగళవారం పట్టణంలోని 27 వార్డు ఆర్.కె గార్డెన్ ప్రాంతంలోని లోతట్టు ప్రాంతాలను పాటుశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిరంతరం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వలన లోతట్టు ప్రాంతాలలో ఉన్న ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని ఎగువన కురుస్తున్న వర్షాల వలన మూసి ఉధృతంగా ప్రవహిస్తున్నందన్నారు.అలాగే వాగులు, వంకలు వర్షపునీటితో నిండు కుండలా ఉన్నందున ప్రజలు, పశువుల కాపరులు వెళ్లకుండా అప్రమత్తం చేయాలని సూచించారు. భారీ వర్షాల వలన ప్రజా సమస్యలు తెలియచేసేందుకు ఇప్పటికే కలెక్టరేట్ నందు 6281492368 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి అధికారులు, సిబ్బంది సమస్యలపై నివృత్తి చేయనున్నట్లు తెలిపారు.పట్టణంలో మున్సిపల్ సిబ్బంది నిరంతరం విధులలో ఉండాలని రోజువారీ పారిశుధ్య పనులను ఎప్పటికప్పుడు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం నూతనంగా చేపట్టిన ఎస్పీ కార్యాలయాన్ని (డి.పి.ఓ) పరిశీలించి కార్యాలయ ఆవరణలో ఎక్కువగా గ్రీనరి పెంచాలని, పరిసర ప్రాంతాలతో పాటు రోడ్ల పనులను పరిశీలించి అధికారులు, కాంట్రాక్టర్లకు పలు సూచనలు చేశారు.మరో మూడు రోజులు భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపినందున ప్రజలను అప్రమత్తం చేస్తూ ఆస్తి, ప్రాణనష్టం జరగకుండా అనుబంధ శాఖల అధికారులు నిబద్ధతతో పనిచేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామనుజుల రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో వర్షాలు అధికంగా పడుతున్నందున జ్వరాలు, అంటువ్యాధులు



ప్రబలకుండా నిరంతరం వైద్యాధికారులు క్షేత్ర స్థాయి పర్యటనలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావు ఆదేశించారు. మంగళవారం మునగాల, నడిగూడెం, అనంతగిరి మండలంలో విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన విద్యానందించాలని సూచించారు.వర్షం వలన పాత పాఠశాల కురవడం ముందే గుర్తించాలని ఆదిశగా చర్యలు చేపట్టాలని తెలిపారు.పిల్లలకు డిజిటల్ క్లాసులపై ఎక్కువగా దృష్టి పెట్టేలా చూడాలని అలాగే ఆసక్తి గల విద్యార్థులకు మెరుగైన క్రీడలపై తర్ఫీదు అందించాలని సూచించారు.నడిగూడెం తహసీల్దార్ కార్యాలయం, హైస్కూల్‌ను తనిఖీ చేసి తహసీల్దార్ కార్యాలయంలో పలు భూసంబంధిత విషయాలపై అడిగి రికార్డులను పరిశీలించారు. అదేవిదంగా నడిగూడెం ఎంపీడీఓ కార్యాలయం, హై స్కూల్, పి హెచ్ సి, మిషన్ భగీరథ ట్యాంక్ పరిశీలించారు. మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మందుల కొరత లేకుండా ఉండాలని, వర్షాలు పడుతున్నందున జ్వరాలు, ఇతర వ్యాధులు ప్రబలకుండా వైద్యులు తప్పక విధుల్లో ఉండాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు, ఎంపీడీఓలు, జీపీ,సెక్రెటరీలు, తదితరులు పాల్గొన్నారు.

మండలంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-అనంతగిరి

మండలంలోని కలెక్టర్ వెంకట్రావు మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పలు సమస్యలపై సమావేశం నిర్వహించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో రికార్డులను పరిశీలించి అభివృద్ధి పనులు తెలుసుకున్నారు.ప్రస్తుతం వర్షాల తీవ్రత దృష్ట్యా ప్రభుత్వ పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.పభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి వ్యాధుల సీజన్ కారణంగా గ్రామాల్లో ఏఎన్ఎంలు అందుబాటులో ఉండాలని సూచించారు.పాలేరు వాగుకు అనుకొని ఉన్న గ్రామాల ప్రజలు జాగ్రత్తలు వహించేలా అవగాహనాకార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తహసీల్దార్ కిరణ్‌ను ఆదేశించారు.మండలకేంద్రంలో ప్రాథమిక పాఠశాల శిధిలావస్థలో ఉందని సర్పంచ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో పాఠశాల పనులు పూర్తి చేసేందుకు కార్యచరణ చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.మండలవ్యాప్తంగా మన ఊరు మనబడి ప్రణాళిక పనులు అడిగి తెలుసుకున్నారు.



గ్రామపంచాయతీ కార్మికులు సమ్మెలో భాగంగా కలెక్టర్ కు వినతి పత్రం అందించి సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. మండల కేంద్రంలో కలెక్టర్ పర్యటన ఉందని తెలిసిన అధికారులు హాజరు కాకపోవడంతో తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఒంటరైన కుటుంబానికి అండగా నిలబడిన గ్రామస్తులు



• రూ.2.57 లక్షలు అందజేత

నవతెలంగాణ-కోదాదరూరల్

గ్రామంలో కుటుంబ పెద్ద చనిపోవడంతో ఒంటరైన కుటుంబానికి గ్రామం ఆర్థిక భరోసా కల్పించి అండగా నిలిచింది.వివరాల్లోకి వెళ్శితే.. మండలపరిధిలోని యర్రవరం గ్రామానికి చెందిన చామకూరి గోపయ్యగౌడ్ ప్రమాదవశాత్తు ఇటీవల మరణించారు.ఇంటి యజమాని మరణించడంతో భార్య ఇద్దరు పిల్లలు అనాథలయ్యారు.ఆ సమయంలో కనీసం దహనసంస్కారాలు చేసేందుకు కూడా పైసలు లేకపోవడంతో గ్రామస్తులు తలా ఒక చేయి వేసి ఖననం పూర్తి చేశారు.తదనంతరం వారి పరిస్థితి మరింత దయనీయంగా ఉండడంతో చలించిన గ్రామస్తులు, విద్యాసమితి ప్రెసిడెంట్ పెండెం తారక్‌గౌడ్ వారి మిత్రబృందం రూ. 2,57,000 మృతుడి భార్య, పిల్లలకు అందజేసి ఆర్థికంగా ఆదుకున్నారు.ఈ కార్యక్రమంలో పెండెం వెంకట్రామ్‌గౌడ్, ప్రెసిడెంట్ శ్రీను, బి.ఉపేంద్ర, బచ్చయ్య, బి.నాగయ్య, నరేష్,సత్యం హుస్సేన్ శ్రీను, వెంకటేష్, పెండెం మంగమ్మ, సత్యమ్మ పాల్గొన్నారు.

పనివేళలు మార్చుతూ ఇచ్చిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్రంలోని ప్రాథమిక ,ప్రాథమికోన్నత పాఠశాలల పనివేళలు మార్చుతూ విద్యాశాఖ జారీ చేసిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్.సోమయ్య, జిల్లా ప్రధానకార్యదర్శి అనిల్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అశాస్త్రీయమైన ఉత్తర్వులను తమ సంఘం వ్యతిరేకిస్తుందన్నారు.ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విద్యార్థులు గ్రామీణప్రాంతాల్లో ఉండే వ్యవసాయ కార్మికుల పిల్లలు, కౌలురైతుల పిల్లలు, ఇతర బడుగు బలహీన వర్గాల పిల్లల తల్లిదండ్రులు వ్యవసాయ పనులకు ఉదయాన్నే వెళ్తారన్నారు.చాలా త్వరగా పిల్లల్ని పాఠశాలలకు పంపించేసి తమ పనికి వెళ్లాలని కోరుకుంటారని తెలిపారు.అదే సమయంలో ప్రయివేట్,కార్పొరేట్ పాఠశాలలు ఉదయాన్నే ప్రారంభవుతాయని పేర్కొన్నారు.తల్లిదండ్రులు ఉదయం ఏడు గంటల నుండే విద్యార్థులను పాఠశాలలకు పంపే ప్రయత్నాలు ప్రారంభిస్తారని తెలిపారు.వారిని తీసుకెళ్లే వాహనాలు కూడా త్వరగానే ఇళ్ల వద్దకు వస్తాయని చెప్పారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలలు ఆలస్యంగా ప్రారంభిస్తే ఆ ప్రభావం విద్యార్థుల సంఖ్య పై పడే ప్రమాదం ఉంటుందన్నారు.ఆలస్యంగా ప్రారంభమయ్యే పాఠశాలలకు తల్లిదండ్రులు విద్యార్థులను పంపరని ఆందోళన వ్యక్తం చేశారు.విద్యార్థుల సంఖ్య తగ్గిపోయి క్రమేణా పాఠశాలలు మూతపడతాయని, కాబట్టి వెంటనే ఈ అశాస్త్రీయమైన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

విరివిగా మొక్కలు నాటాలి

ఆలేరు రూరల్ : గ్రామాల్లో విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ ,మాజీ ఎంపీపీ కాసాగల అనసూయ అన్నారు .మంగళవారం మండలంలోని కొలనుపాక గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటికి నాలుగు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ సోమిరెడ్డి ,గ్రామ శాఖ అధ్యక్షుడు జంగస్వామి, కొల్లూరు గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం వెంకట పాపిరెడ్డి ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిష్టయ్య,మాజీ ఎంపిటిసి అంజయ్య, విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు భానుచందర్ ,విద్యా కమిటీ చైర్మన్ కొండల్ ,వార్డు సభ్యులు బాలరాజు, నరేందర్ ,పరశురాములు, కమల ,నాయకులు పండరి ,అశోక్ ,కాళీ ,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ క్లాత్ అండ్ రెడిమేడ్ అసోసియేషన్ అధ్యక్షునిగా చంద్రయ్య

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ క్లాత్ అండ్ రెడిమేడ్ అసోసియేషన్ ఎన్నికలు మంగళవారం మండలపరిధిలోని దండుమల్కాపురంలోని శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయ సన్నిధిలో నిర్వహించారు. అధ్యక్షునిగా జిల్లా చంద్రయ్య, ప్రధానకార్యదర్శిగా సుంకి గణేశ్, కోశాధికారిగా దేవులపల్లి గణేశం, గౌరవ అధ్యక్షునిగా జిల్లా బిక్షం, ఉపాధ్యక్షునిగా గోశిక పాండు, సహాయకార్యదర్శిగా బాష్పాల జగదీశ్, మరికొంతమందిని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి



- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి
- విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం

నవతెలంగాణ- భువనగిరి రూరల్

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ప్రభుత్వ విప్ , ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ పమేలా సత్పతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు రెవెన్యూ, పోలీసు శాఖ కృషి చేయాలన్నారు. గ్రామాల్లో పౌరహక్కుల దినోత్సవం పట్ల, చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం అందరికి ఉందన్నారు. అనంతరం కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ 2022-23 సంవత్సరానికి 95శాతం కేసుల పరిహారం కింద రూ. 90.00 లక్షలు మంజూరు చేసినట్టు తెలిపారు. ప్రతి మూడు నెలలకోసారి సమావేశం నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని, కమిటీ సభ్యులకు ఎప్పటికప్పుడు సమాచారం అందజేస్తామని తెలిపారు. పౌరహక్కుల దినోత్సవం క్రమం తప్పకుండా షెడ్యూల్ ప్రకారం గ్రామాల్లో నిర్వహించాలని, రెండు రోజుల ముందు సంబంధిత గ్రామాల్లో ప్రచారం నిర్వహించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పౌరహక్కుల దినోత్సవం మీటింగ్ మినిట్స్ కాపీలు కలెక్టర్ కార్యాలయానికి పంపించిన తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పౌర హక్కుల మీద ప్రచార కార్యక్రమాలను చేపడతామని ఇందులో విద్యా, సంక్షేమ శాఖల అధికారులు పాల్గొనాలని తెలిపారు. డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేష్ చంద్ర మాట్లాడుతూ సభ్యుల విజ్ఞప్తి మేరకు ఈ కేసుల్లో ఫిర్యాదుదారులకు చార్జ్ షీట్ కాపీ ఇవ్వబడుతుందని తెలిపారు. పౌర హక్కుల ప్రచార కార్యక్రమంలో పోలీసు శాఖ వారు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారి, భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, అసిస్టెంట్ పోలీస్ కమిషనర్లు మొగులయ్య, వెంకటరెడ్డి, శివరామిరెడ్డి, మానిటరింగ్ కమిటీ సభ్యులు సర్పం శివలింగం, బర్రె సుదర్శన్, కంచనపల్లి నర్సింగరావు, దాసరి తిరుమలేష్, రాజన్ నాయక్, భాస్కర్ గౌడ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి మాన్య, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి నాగిరెడ్డి, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి యం. జయపాల్ రెడ్డి పాల్గొన్నారు.

కోమటిరెడ్డి వెంకటరెడ్డిని విమర్శించడం సరికాదు



నవతెలంగాణ -రామన్నపేట

అనిల్ కుమార్ రెడ్డి ఆయన వ్యక్తిగత స్వార్థం కోసం టిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకొని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని వెంకటరెడ్డిని విమర్శించడం సరికాదని, హాస్యాస్పదంగా ఉందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భువనగిరి జిల్లాలో గ్రూపు రాజకీయాలను చేసిన వ్యక్తి అనిల్ కుమార్ రెడ్డి అని మర్శించారు. నోరు అదుపులో పెట్టుకోవాలని, కోమటిరెడ్డి వెంకటరెడ్డిని విమర్శించే స్థాయి నీకు లేదని అన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు శోభారాణి, గుండాల సతీష్, యువజన కాంగ్రెస్ నాయకులు బత్తుల నవీన్ కుమార్, మిర్యాల మల్లేష్,బండమీది లింగస్వామి, గోగు హరి ప్రసాద్, పబ్బు వెంకటేష్, అప్పం గోయల్, మహేశ్వరం అశోక్, కోళ్ల గ, బత్తుల నవీన్, గట్టు బాలు, గాదే కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓ కార్యాలయం ముట్టడి



నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

సమస్యలను పరిష్కరించాలని 20 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడంతో జీపీ కార్మికులు మంగళవారం ఎంపీడీఓ కార్యాలయాన్ని ముట్టడించారు. కార్యాలయం తాళం తీయకముందే కార్మికులు, కార్మిక సంఘం నాయకులు ప్రధాన ద్వారం వద్ద బైటాయించారు. మధ్యాహ్నం 12 గంటల వరకు కార్యాలయంలోకి అధికారులను సిబ్బందిని ఎవరిని పోనీయకుండా అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ భువనగిరి జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు చిలువేరు అంజయ్య, ఏఐటీయూసీ మండల కార్యదర్శి సిలువే రంగయ్య, సీఐటీయూ మండల కార్యదర్శి రాచకొండ కృష్ణ,జిల్లా కమిటీ సభ్యులు కొంగరి మారయ్య, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పలపల్లి బాలకృష్ణ,జేఏసీ నాయకులు ముత్యాల చంద్రకాంత్ మెరుగు యాదయ్య భద్రగోని వెంకటేశం బిక్షపతి ఏర్పుల సైదులు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామరం : గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె 20 వ రోజు కు చేరింది.మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె కు,మర్యాల సర్పంచ్ కుర్మిండ్ల దామోదర్ గౌడ్ సంఘీభావం తెలిపి కార్మికులకు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికుల సమస్యలు తొందరగా పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో కొమ్ము బాలరాజ్, కొండమడుగు బాలయ్య, కీసర సత్తయ్య, మనేమ్మఅండాలు, పెంటమ్మ, తదితర కార్మికులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన జిపి కార్మికుల సమ్మె 20వ రోజుకు చేరుకున్న సందర్భంగా జేఏసీ మండల అధ్యక్షుడు గ్యాదపాక నాగరాజు మాట్లాడుతూ సమ్మె చేయబట్టి రోజులు ఐతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు గ్రామాలలో చెత్త ఎక్కడపడితే అక్కడ పేరుకుపోయి ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందని తెలిపారు. మా సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఉప్పలమ్మ, యాదగిరి ,లక్ష్మి, అంజయ్య, దేవయ్య, దివ్య ,బాబు ,యాకోబు, జాంగిర్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట: తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణగ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్, కార్మికులు చేస్తున్న సమ్మె 20వ రోజుకు చేరడంతో మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి బోనం సమర్పించారు. ఈ సందర్భంగా మా న్యాయమైన సమస్యలు ప్రభుత్వం పరిష్కరించే విధంగా ఆశీర్వదించాలని మహిళా కార్మికులు తల్లిని అభ్యర్థించారు. వీఆర్ఏ సంఘం నాయకులు బోళ్ల భాషయ్య, ఎడ్ల వెంకన్న సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కారోబార్, బిల్ కలెక్టర్ లను సహాయపంచాయితీ కార్యదర్శిగా నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి నకిరికంటి రాము, నాయకులు శుభకోటి శ్రీనివాస్ చారి, ఎండి బాబు, దొంత నరసింహ, పాలెం స్వామి, తుంగ యాదయ్య, ముత్యాల సాయిలు, గాదె ఎల్లయ్య అనెగంటి మహేష్, కొండగడప నవీన్, మంటి నాగరాజు, గాదె సాయిలు, భాష బోయిన మత్స్యగిరి, బాచుపల్లి



సైదులు, బూడిది మారయ్య, మంద నరసింహ, మంటి నాగరాజు, మెండె లావణ్య, కడారి భాగ్య, కొమ్ము లక్ష్మమ్మ, పెద్ద లక్ష్మమ్మ, కాడే యాదమ్మ బొడ్డు రమేష్, గాదె యాదయ్య, నకరికంటి సుదర్శన్, చిత్ర కంటి శోభ, కొమ్ము కవిత, నల్ల నవనీత, నల్ల సుగుణమ్మ, బందెల ముత్తమ్మ, తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్ : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ పట్టణకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న సమ్మె మంగళవారం 20వ రోజుకు చేరింది. ఈ సమ్మెకు సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్ సంఘీభావం తెలిపి మాట్లాడారు. గ్రామ పంచాయతీ కార్మికులను రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, భీమా, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈ సమ్మెలో గ్రామ పంచాయతీ వర్కర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు మాంద్ర శ్రీను, గుడ్డేటి పాపయ్య, కార్మికులు పాల్గొన్నారు.

మోత్కూరు: గ్రామపంచాయతీ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న సమ్మె మంగళవారం 20వ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా పంచాయతీ కార్మికులు మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో భిక్షాటన చేశారు. 20 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం తమను పట్టించుకోవడం లేదని, వెంటనే స్పందించి తమతో చర్చలుజరిపి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు సూరారం నాగయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు సూరారం భాస్కర్, టి.మహేష్, సైదులు, బుచ్చయ్య, సుదర్శన్, మల్లేష్, ధనుంజయ్, యాదగిరి, బుగ్గమ్మ ఎల్లమ్మ, శైలజ, లక్ష్మీ, ఎల్లయ్య, సోమయ్య కృష్ణతదితరులు పాల్గొన్నారు.

మహిళలను నగ్నంగా ఊరేగించి,హత్యచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి



- మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి

నవతెలంగాణ-గుండాల

మణిపూర్ రాష్ట్రంలో కుకీ తెగకు చెందిన మహిళలను వివస్త్రలుగా చేసి ఊరేగించి హత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి బీరన్ సింగ్ ప్రభుత్వాన్ని వెంటనే బర్తరఫ్ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి,గుండాల సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మద్దెపురం రాజు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 70 రోజులుగా మహిళలపై అత్యాచారాలు హత్యలు జరుగుతుంటే ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పరిపాలన యంత్రాంగంతో నిలువరించి శాంతి సామరస్యం నెలకొల్పాల్సింది పోయి ప్రపంచానికి తెలియకుండా సోషల్ మీడియా నెట్‌వర్క్ ఆన్లైన్ సేవలు నిలిపివేయడం అత్యంత దుర్మార్గపు చర్య అన్నారు. ఆయన కు ముఖ్యమంత్రిగా కొనసాగే అర్హత లేదని విమర్శించారు. దేశంలో అల్లరి మూకలు చెలరేగి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తుంటే దేశ ప్రధాని నరేంద్ర మోడీ విదేశీ పర్యటనలు వెళ్లడం సిగ్గుమాలిన చర్య అన్నారు. .కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు శాంతిభద్రతలు కాపాడేందుకు తగిన చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అన్నెపర్తి నర్సయ్య, గోపాలు, యాదగిరి, సాయిలు, అనిత, నర్సమ్మ, భాగ్యమ్మ, లక్ష్మి, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్: మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్లను అదుపు చేయాలని డిమాండ్‌చేస్తూ మంగళవారం పట్టణకేంద్రంలోని 65వ నెంబర్ జాతీయ రహదారిపై సీపీఐ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య మాట్లాడారు. 80 రోజులుగా మణిపూర్ రాష్ట్రంలో రెండు జాతుల మధ్య జరుగుతున్న గొడవలను అదుపుచేయలేని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలది సిగ్గుచేటన్నారు. బీజేపీ ప్రభుత్వం ప్రజల మధ్య చిచ్చుపెడుతూ ప్రజల ప్రాణాలు పోతున్నా ప్రధాని మోడి మౌనం వీడకపోవడం విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కుర్మిద్దె శ్రీనివాస్, నాయకులు దుబ్బాక భాస్కర్, పగిళ్ల మోహన్‌రెడ్డి, కలకొండ సంజీవ, పొట్ట సత్యం,



కలమ్మ, రామలింగం, కొండూరు వెంకటేశ్, లింగమ్మ, ఎస్ఏ.రహమాన్, బద్దుల సుధాకర్, మల్లారెడ్డి, అంజయ్య, లింగస్వామి పాల్గొన్నారు.

రాజ్యాంగమే భారత దేశపు ధర్మశాస్త్రం

- సామాజిక ఉద్యమ నాయకులు కొడారి వెంకటేష్

నవతెలంగాణ - భువనగిరి



రాజ్యాంగమే భారత దేశపు ధర్మశాస్త్రమని, దానికి మనమంతా విధేయులమై ఉండాలని సామాజిక ఉద్యమ నాయకులు కొడారి వెంకటేష్ కోరారు. మంగళవారం తన పుట్టినరోజు సందర్భంగా భువనగిరి జిల్లా కేంద్రంలోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో ఖురాన్, బైబిల్, భగవద్గీత లను భారత పౌరులందరూ విధిగా అంగీకరించాలని నిభంధనేది లేదని, కానీ భారత రాజ్యాంగాన్ని మాత్రం భారత పౌరులందరూ విధిగా అంగీకరించాలని నిబంధన మాత్రం ఉందని తెలిపారు. ఈరోజు నుంచి ప్రతి మంగళవారం ఒక పాఠశాల,కళాశాలలో విద్యార్థులకు భారత రాజ్యాంగం పై అవగాహన కల్పించేందుకు కృషి చేస్తామనితెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య, వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు ధరణికోట నర్సింహ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జాగిల్లపురం అయిలయ్య, ఎస్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్,టీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు భూతం యాదగిరి, విద్యుత్ ఉద్యోగుల సంఘం నాయకులు అంకం వెంకన్న, నాయకులు ఈరబోయిన నాగభూషణం,ఆలేటి సత్యం, జర్నలిస్ట్ నాయకులు జాకీర్ , సురేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మధుసూదన్ రెడ్డి

నవతెలంగాణ -బొమ్మలరామారం



బొమ్మలరామారం మాజీ సింగిల్ విండో చైర్మెన్ మోకు మధుసూదన్ రెడ్డి బీఆర్ఎస్‌ను వీడి మంగళ వారం మాజీ ఎమ్మెల్యే కుడుదుల నగేష్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ చేరారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీలో తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.

కూలిన పెంకుటిల్లు

నవతెలంగాణ- ఆలేరురూరల్

మండలంలోని గుండ్ల గూడెం గ్రామానికి చెందిన పూసలోజు రాములు పెంకుటిల్లు మూడు రోజుల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మంగళవారం కూలిపోయింది. ఉదయం ఇంట్లో ఉన్న రాములు ఆయన భార్యకి ఏమి కాకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. నిత్యావసర వస్తువులు పాడయ్యాయిజ వీరిది నిరుపేద కుటుంబం కావడంతో ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం అందజేయాలని మాజీ సర్పంచ్ దూసరి అంజయ్య కోరారు.

రేవంత్ కుట్రలను గమనిస్తున్న ప్రజలు

నవ తెలంగాణ-మోత్కూరు



టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి కుట్రలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని, ఆయన ఆటలను ప్రజలు చెల్లనివ్వరని ఓయూ జేఏసీ నాయకులు మర్రి అనిల్ కుమార్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి హద్దు మీరి సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, ఊసరవెల్లిలా రంగులు మార్చి పార్టీ కండువాలు మార్చేది రేవంత్ రెడ్డి అని విమర్శించారు. తెలంగాణ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న సీఎం కేసీఆర్ పట్ల అనుచిత వ్యాఖ్యలుచేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని, ప్రజాక్షేత్రంలో తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. టీడీపీలో ఉన్నప్పుడు కాంగ్రెస్ నాశనం కోరుకున్న రేవంత్ రెడ్డి ఇప్పుడు కాంగ్రెస్ లో చేరి మిగతా పార్టీలు నాశనం కావాలనుకోవడం దొంగే దొంగ అన్నట్టు ఉందని విమర్శించారు. ఊసరవెల్లి రాజకీయాలు చేస్తున్నదే రేవంత్ రెడ్డి అని, కమ్యూనిస్టులను రెచ్చగొడుతూ బీఆర్ఎస్ కు వ్యతిరేకం చేయాలని చేస్తున్న కుట్రలు ఫలించవన్నారు. తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలు సీఎం కేసీఆర్ నే కోరుకుంటున్నారని, రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమన్నారు.

బ్లాస్టింగ్‌పై... కలెక్టరేట్‌ను ముట్టడిస్తాం

- ప్రజా సంఘాల జేఏసీ కన్వీనర్ మైలారం జంగయ్య

నవతెలంగాణ -బొమ్మలరామారం



బ్లాస్టింగ్ సమస్యపై కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని ప్రజా సంఘాల జేఏసీ కన్వీనర్ మైలారం జంగయ్య అన్నారు.జేఏసీ మండల కమిటీ సమావేశంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ స్టోన్ క్రషర్లు నిబంధనలకు విరుద్ధంగా, పరిమితికి మించి చేస్తున్న భారీ బ్లాస్టింగ్ వల్ల గ్రామాల్లో ఇండ్లు పర్రెలు పట్టి ధ్వంసమయ్యాయని తెలిపారు. ఐదు నెలలుగా పోరాటం చేస్తున్నా సంబంధింత అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. చివరగా అన్ని శాఖల అధికారులను పార్టీలుగా చేస్తూ మానవ హక్కుల కమిషన్‌లో ఫిర్యాదు చేయబోతున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు వట్టిపల్లి సుదర్శన్,సుంచు యాదగిరి,మైలారం నర్సింహ్మా,సల్ల బిక్షపతి,ఊట్ల రమేష్, రాజు సుదర్శన్, ఆశయ్య రాంబాబు,రవి, ప్రదీప్, పండుగ రాజు, తదితరులు పాల్గొన్నారు.

డీసీసీ అధ్యక్షుడిగా అండెం సంజీవరెడ్డిని నియమించాలి

నవతెలంగాణ-గుండాల



యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సోమవారం బీఆర్ఎస్ లో చేరికతో ఖాళీ అయిన డీసీసీ అధ్యక్ష పదవిని అండెం సంజీవరెడ్డికి నియమించాలని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి,భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలను గుండాల మండల కాంగ్రెస్ పార్టీ తరపున మండల అధ్యక్షుడు ఏలూరు రాంరెడ్డి కోరారు.మంగళవారం ఆయన మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కుంభం అనిల్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉన్న భువనగిరి నియోజకవర్గ కార్యకర్తలను,నాయకులను కలుపుకుని నాయకత్వం వహించకుండా ఒంటెద్దు పోకడలకు పోయి,పైళ్ల శేఖర్ రెడ్డితో ఉన్న వ్యాపార సంబంధాలను దృష్టిలో పెట్టుకొని బీఆర్ఎస్ పార్టీలో చేరడాని ఆరోపించారు. అవేవీ బయటకి చెప్పకుండా ఎంపీకోమటిరెడ్డి వెంకటరెడ్డిపై నిందలు వేయడం సరైనది కాదన్నారు.



కబడ్డీ క్రీడాకారులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే కిశోర్ కుమార్

నవ తెలంగాణ- అడ్డగుడూర్

అడ్డగూడూరు మండలానికి చెందిన కబడ్డీ క్రీడాకారులు నిలేష్, శ్రీకాంత్, ప్రసన్న ముగ్గురు డబ్ల్యూ.కె .ఎఫ్. ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలో ఎంపిక కావడంతో ఈనెల 30న మధ్యప్రదేశ్ లో జరిగే జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికై వెళ్లడానికి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాడు. విషయం మండల నాయకులు తెలియపరచగానే వెంటనే స్పందించిన తుంగతుర్తి శాసనసభ్యులు, ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్ క్రీడాకారులను ప్రోత్సహించడం తో పాటు తెలంగాణ తరుపున కబడ్డీ ఆడబోతున్న క్రీడాకారులకు తనవంతుగా ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున ముగ్గురు క్రీడాకారులకు రూ.30వేల ఆర్థిక సహాయం పంపించడంతో మంగళవారం అడ్డగూడూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి ,ఎంపీపీ దర్శనాల అంజయ్య , మాజీ ఎంపీటీసీ పూలపెల్లి జనార్దన్ రెడ్డిల చేతుల మీదుగా ఎంపికైన క్రీడాకారులకు ఒక్కొక్కరి రూ.10 చొప్పున అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ రాష్ట్ర కార్యదర్శి మాధాను అంథోనీ,పట్టణశాఖ అధ్యక్షులు నాగులపెల్లి దేవగిరి,బిఆర్ఎస్ మండల యువ నాయకులు పరమేష్ గూడెపు, బిఆర్ఎస్వి తుంగతుర్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బాలెంల అరవింద్, బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు పయ్యావుల రమేష్, బిఆర్ఎస్ నాయకులు బాలెంల విద్యాసాగర్,పట్టణశాఖ ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి రవి, యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు గూడెపు నరేష్, బాలెంల అవినాష్,బొడ్డుగూడెం ఉప సర్పంచ్ లిచుక్క బాబు,బిఆర్ఎస్ మండల నాయకులు బాలెంల అయోధ్య, మందుల కిరణ్, మెంబర్లు దాసరి బాలరాజు,పూజారి సైదులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



ముంచుకోస్తున్న సీజనల్ వ్యాధుల ముప్పు

- పట్టణంలో పారిశుధ్యం అస్తవ్యస్తం

నవతెలంగాణ -ఆలేరుటౌన్

వారం రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు పట్టణంలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. పరిసరాల పరిశుభ్రత లోపంతో , డెంగ్యూ మలేరియా ఇతర వ్యాధులు వ్యాపించే ప్రమాదం పొంచి ఉంది. పురపాలక సంఘ అధికారులు, ప్రజాప్రతినిధులు ముందస్తు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. వాతావరణ మార్పుల వల్ల, సీజనల్ వ్యాధుల వారణకు చర్యలు చేపట్టాలను ఒక వైపు వైద్య ఆరోగ్యశాఖ చెబుతున్నప్పటికీ , తగ్గట్టుగా చర్యలు మాత్రం శూన్యంగా కనబడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఆదివారం ఉదయం 10 గంటలకు ఇంటి పరిసరాల పరిశుభ్రత కోసం ఒక గంట సమయం కేటాయించాలని ప్రజలకు పిలుపునిస్తోంది. ఇంటి చుట్టూ ఉండే చెత్తాచెదారం, ఇంటి పాత సామాగ్రి , కూలర్లు, కొబ్బరి చిప్పలు, గోళాల లో నీటి నిలువ ఉండడంతో, వర్షం నీరు తోడై, దోమల సంతతి పెరిగేందుకు లార్వా ఉత్పత్తి తో డెంగ్యూ, మలేరియా, విశపూరితమైన దోమల ఉత్పత్తి చెందుతాయి. పరిసరాల పరిశుభ్రత కోసం ప్రజలు భాగస్వాములు కావాల్సి ఉంది. పురపాలక శాఖ నుండి ఆలేరు పట్టణంలోని 12 వార్డుల్లో దోమల నివారణ కోసం పాగింగ్ చేపట్టాల్సి ఉంది. పట్టణంలోని బీసీ కాలనీ , ఆదర్శనగర్ , కొలనుపాక రోడ్డు, బృందావన్ కాలనీలో , పోచమ్మ వీధి , కాటమయ్య నగర్ ,క్రాంతి నగర్ , ఓ పాటు పట్టణంలోని మెయిన్ రోడ్డు, బస్టాండ్, ఇతర ప్రాంతాలలో దోమల సంతతి విపరీతంగా పెరిగే అవకాశం ఉంది. బృందావన్ కాలనీలో డ్రైనేజ్ నిర్మాణ పనులు చేపట్టకపోవడంతో ఎక్కడికక్కడ నీరు నిలిచిపోయింది.

పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి
పురపాలక కమిషనర్ చక్రపాణి



ఆలేరు పట్టణంలోని ప్రజలు పరిసరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఇలా బయట చెత్త జమ కాకుండా చూసుకోవాలి. వరసగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో దోమలు విస్తరించి అవకాశం ఉంది. తద్వారా విష జ్వరాలు, మలేరియా, టైఫాయిడ్, కలరా వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. పారిశుద్ధ్య నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపడతాం.పరిసరాల పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలి.

స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ - భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలో చదువుతున్న ఎస్సీ విద్యార్థులు 2023-24 సంవత్సరానికి బెస్ట్ అవైలేబుల్ స్కీం కింద ఇంగ్లీష్ మీడియం 1వ తరగతి (డే స్కాలర్) , 5వ తరగతి (రెసిడెన్షియల్) విద్యార్థుల నుండి దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి ఎం.జయపాల్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 23 సీట్లు 1వ తరగతి (డే స్కాలర్) ,26 5వ తరగతి (రెసిడెన్షియల్) సీట్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఆసక్తిగల విద్యార్థులు ఈ నెల 26 నుండి 31వ తేదీవరకు కలెక్టరేట్‌లోని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి, రూమ్ నెంబర్. (ఎస్17), రెండవ అంతస్తు కార్యాలయములో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

ఇంటింటికి ఆరు మొక్కలు అందించాలి

●కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇంటింటికి ఆరు మొక్కలను అందించాలని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు.మండలంలోని ఉట్లపల్లిలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా మొక్కలు ఇంటింటికి చేరాయా...గ్రామ పంచాయతీ అందించిందా లేదా అనిక్షేత్రస్థాయిలో సమస్యలు ఏమున్నాయి....అనే అంశాలను స్థానికులతో ఇంటికి వెళ్లి స్వయంగా చర్చించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.అవెన్యూ ప్లాంటేషన్, పరిశీలించి మొక్కలు పెరుగుదల పంపిణీ....ఫెన్సింగ్ ... ప్రక్రియపై ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మిని అడిగి తెలుసుకున్నారు.మొక్కల పంపిణీ ప్రక్రియలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పంచాయతీ సెక్రెటేరీల పనితీరును బట్టి క్రమబద్ధీకరణ జరుగుతుందని తెలిపారు.ఆయన వెంట ఎంపీఓ వీరారెడ్డి,ఏపీఓ కళావతి, పంచాయతీ సెక్రెటరీ యాదగిరి, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్‌లో బీసీబిల్లును ప్రవేశపెట్టాలి

దేవరకొండ:పార్లమెంటులో బీసీ బిల్లును ప్రవేశపెట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు.మంగళవారం స్థానిక బీసీ సంఘంలో ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చిన కానుంచి బీసీల కులాల వారిగా కుల జనగణన ఇప్పటివరకు చేయలేదని బీసీలకు రాజ్యాంగబద్ధమైన,చట్టపరమైన హక్కుల విషయంలో అన్యాయం జరుగుతుందన్నారు.పార్లమెంట్ సమావేశంలో రిజర్వేషన్లు బీసీకులగనన తక్షణమే బిల్లు పెట్టి బీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చొల్లేటి భాస్కరాచారి,పున్న శ్రీను,రాసమల్ల నాగయ్య, కమ్మలపల్లి వెంకటయ్య, కొప్పెర శ్రీనివాస్,నీలం ప్రవీణ్ కుమార్, చంద్రవంక రంగా ఆంజనేయులు, తూటుపల్లి వేణు, తూటుపల్లి శ్రీనివాస్,తూటుపల్లి శంకర్, బోయపల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.

పత్తి పంటను పరిశీలించిన ఏడీఏ

అడవిదేవులపల్లి: అడవిదేవులపల్లి మండలంలోని కొత్తనందికొండ గ్రామంలో మంగళవారం పత్తి పంటను మిర్యాలగూడ ఏడీఏ పోరెడ్డి నాగమణి సందర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం ప్రత్తి పంటలో అంతర కృషి చేసి కలుపు మొక్కలను తీసివేసు కోవాలన్నారు.మొదటి దశ ఎరువులను మంచి పదునులో వేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి.అర్చన, ఏఈఓ రావులనరేష్, రైతులు స్వామి,జైరాం,రంగ తదితరులు పాల్గొన్నారు

సామూహిక శ్రీమంతాలు, అన్నప్రాసన

అడవిదేవులపల్లి :పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం అడవిదేవులపల్లి మండలంలోని మొల్కచర్ల, బాలాజీతండా, నల్లమిట్టతండా, అడవిదేవులపల్లి 3వ అంగన్వాడీ కేంద్రాలలో అన్నప్రాసన, శ్రీమంతం వేడుకలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ ఎం రమాదేవి,ఎం.రాణి, ఎన్.శ్రీదేవి, ఎం ,జ్యోతి,గర్భిణులు, బాలింతలు, కిశోరబాలికలు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

దామరచర్ల :వీఆర్ఏల ఉద్యోగ క్రమబద్ధీకరణ చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి మంగళవారం దామరచర్ల మండలకేంద్రంలో వీఆర్ఏల సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు.అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ కుందూరు వీరకోటిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఎండీ.యూసుఫ్,ఎంపీటీసీలు సోమ సైదిరెడ్డి, బాలలక్ష్మీసత్యనారాయణ, కామేపల్లి అనంతలక్ష్మీ , కో ఆప్షన్ సభ్యులు నాగులమీరా, ఉపసర్పంచ్ సోమయ్య, పగిడి నరహరి, వీఆర్ఏలు ప్రవీణ్,నాగలక్ష్మి పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి :మండలపరిధిలోని ఆయా గ్రామాలలో పనిచేస్తున్న వీఆర్ఏలు స్థానిక చౌరస్తా సెంటర్ వద్ద సీఎం కేసీఆర్, కేటీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షులు పేర్ల రవి, శేఖర్, కాటి సత్తయ్య, ఉపాధ్యక్షులు షేక్ మహబూబ్, బొడ్డు రామకృష్ణ, ఈ.విజయ్, వి.బాబు, లక్ష్మయ్య,ఎల్లయ్య,గోవింద్, రోశయ్య, శ్రీను,అనిల్ పాల్గొన్నారు.

ఘనంగా శీత్లా భవాని పండుగ

నాంపల్లి : మండలంలోని రాందాస్‌తండా గ్రామంలో బంజారాలు శీత్లా భవాని పండుగ సంబురాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ మెగావత్ నీల రవినాయక్, మాజీ ఎంపీటీసీ, ఆలిండియా బంజారా సేవా సంఘం నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు మెగావత్ భాషానాయక్, శ్రీను, వినోద్, రోహిత్ చంద్ర, రమేష్, లాలు, గోపాల్, సర్దార్, తావుర్యా పాల్గొన్నారు.

ముదిరాజ్‌లకు రాజకీయాలలో ప్రాధాన్యత కల్పించాలి

పెద్దవూర:తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగి ఉన్న ముదిరాజ్‌లకు రాష్ట్ర రాజకీయాల్లో ప్రాధాన్యం ఇవ్వాలని టీఆర్ఎంఎస్ మండల అధ్యక్షుడు ఈద వెంకటేష్ ముదిరాజ్, బీసీ విద్యార్థి సంఘం నియోజకవర్గ అధ్యక్షులు జోగు రమేష్ ముదిరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు.మంగళవారం పెద్దవూర మండలకేంద్రంలో విలేకర్లతో మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గాని, గతంలో గాని ఏ ప్రభుత్వం ముదిరాజులకు సముచితస్థానం కల్పించలేదన్నారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎంఎస్ నియోజకవర్గ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, నాయకులు శ్రీను, నాగయ్య, రామకృష్ణ, వెంకన్న, చిన్ని, పిడిగం రామకృష్ణ, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నాంపల్లిలో...

నవతెలంగాణ-దేవరకొండ

గ్రామపంచాయతీ కార్మికులెదుర్కుంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నల్ల వెంకటయ్య డిమాండ్ చేశారు.జీపీ కార్మికుల సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు బిజిలి లింగయ్య, మలిగిరెడ్డి పర్వతరెడ్డి, బుర్రయ్య, పెరికె విజయ్ కుమార్, నల్లరామస్వామి, ఏకుల పుష్పమ్మ,ఏకుల లక్ష్మి,నాగటిబాలయ్య, బుడిగపాక సాయమ్మ అన్నపాక సైదమ్మ, గడుసు బయన్న,ఏకుల మల్లయ్య, కురుమేటి అంజయ్య, ఎరుకల నాగరాజు, ఎండి సిబాజ్, ఇతరులు పాల్గొన్నారు.

నాంపల్లి: మండలకేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు దున్నపోతుకు వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు నాంపల్లి నరేష్, గాదెపాక మరియమ్మ, హరికృష్ణ వెంకటయ్య యాదగిరి స్వామి గణేష్, జైపాల్ రెడ్డి ,ఎల్లయ్య, అరుణ ,సైదమ్మ ,పార్వతమ్మ, సులోచన, యాదమ్మ, జయమ్మ,సరిత రవితేజ, లక్ష్మణ్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ :మండలకేంద్రంలో జీపీ కార్మికుల సమ్మెకు టీపీసీసీ జనరల్ సెక్రెటరీ చల్లమల్లకృష్ణారెడ్డి సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఏర్పుల యాదయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముద్దం నర్సింహగౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నక్క తిరుపతయ్య,మహిళా అధ్యక్షురాలు ఎర్ర అనిత, ఉపాధ్యక్షులు వెన్నమనేని సుధాకర్‌రావు, ప్రధాన కార్యదర్శి సిద్దాపురం జంగయ్య పాల్గొన్నారు.

మిర్యాలగూడరూరల్: మండలకేంద్రంలో జీపీ కార్మికుల సమ్మెకు ఎంసీపీఐయూ రాష్ట్ర నాయకులు వస్కుల మట్టయ్య సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో కాశీ, జ్యోతి, సందీప్, గ్రామ పంచాయతీ కార్మికులు వీరయ్య, మట్టయ్య, శివ, సరస్వతి, ముత్తమ్మ, సైదమ్మ, లింగాచారి, శ్రీనివాస్‌రెడ్డి, బుచ్చయ్య, అనుక్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర : జీపీ కార్మికుల సమ్మెకు బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కంకణాల నివేదితారెడ్డి మద్దతు తెలిపారు.అనంతరం సమ్మెచేస్తున్న జీపీ కార్మికులు ఉచితంగా భోజనం వండి పెట్టారు.

ఉచిత మెడికల్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఉచిత మెడికల్ క్యాంపు లో సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ మిర్యాలగూడ అధ్యక్షులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్ కోరారు. మంగళవారం స్థానిక రైస్‌మిల్లర్స్ భవనంలో,లయన్స్ క్లబ్ సౌజన్యంతో హైదరాబాద్ యశోద హాస్పిటల్ వారి సహకారంతో ఏర్పాటుచేసిన ఉచిత మెడికల్ క్యాంప్ ను ప్రారంభించిన అనంతరం కర్నాటి రమేష్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ఆరోగ్య పరిరక్షణ కోసం తమ వంతు సహాయంగా గుండె, ఎముకలు, సాధారణ వ్యాధులకు సంబంధించిన పరీక్షలతో పాటు అతి తక్కువ ఖర్చుతో గుండెకు సంబంధించిన టుడి ఈకో పరీక్షలను నిర్వహించారని తెలిపారు. ఈ క్యాంపులో సుమారు 150 మంది వరకు పరీక్షలుచేయించుకున్నారని,వారికి జనరల్ చెకప్ తో పాటు కార్డియాలజీ, ఆర్థోపెడిక్ పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమం యశోద హాస్పిటల్ డాక్టర్ లోకేష్ కుమార్ గుప్తా, కార్యక్రమం లో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ సెక్రెటరీ మాశెట్టి శ్రీనివాస్ (డైమండ్) రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గుడిపాటి శ్రీనివాస్, కార్యదర్శి వెంకటరమణ చౌదరి (బాబి) కార్యదర్శి రంగా లింగయ్య, కోశాధికారి పైడిమర్రి సురేష్, లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ ఉపాధ్యక్షులు కోలా సైదులు ముదిరాజ్, కార్యదర్శి యనగండ్ల లింగయ్య, కోశాధికారి బాబురావు, సీనియర్ లయన్స్ డాక్టర్ రాజు, వర్షిత హాస్పిటల్ యజమాని డాక్టర్ రాంబాబు, లయన్ బి. ఎం. నాయుడు గుండా రామారావు లతో బాటు లయన్ మెంబర్స్, రైస్ మిల్లర్స్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యల పరిష్కారానికి తమ వంతు సహాయంగా కృషి చేస్తామని ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి అన్నారు.మంగళవారం పట్టణంలోని సెంట్రల్‌బ్యాంక్ వెనుక భాగంలో ఉన్న శాతవాహన కాలనీలో తిరిగి నెలకొన్న సమస్యలను పరిశీలించారు.ప్రజలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని తమ దృష్టికి తీసుకొచ్చామన్నారు.వీలైనంత త్వరలో సమస్యలను పరిష్కరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు వి.వేమన్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు రమావత్ జగన్‌నాయక్, రాజునాయక్,ఏకుల సురేష్, ఎండి ఖదీర్,వెంకటొరెడ్డి, సేవానాయక్, నాగేంద్ర ఉన్నారు.

ప్రభుత్వాస్పత్రిని సందర్శించిన ఎంపీపీ

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలకేంద్రంలోని ప్రభుత్వాస్పత్రిని మంగళవారం ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి సందర్శించారు.అక్కడున్న వసతులను అడిగి తెలుసుకున్నారు.సీజనల్ వ్యాధుల పట్ల తగు చర్యలు తీసుకోవాలన్నారు.ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ దీపక్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

దోరేపల్లి వెంకమ్మకు నివాళులు

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండలం, శిరసనగండ్ల గ్రామ సర్పంచ్ సదమ్మ భర్త అంజయ్య మాతృ మూర్తి దోరేపల్లి వెంకమ్మ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. వారి నివాసంలో వెంకమ్మ పార్థివ దేహాన్ని బీఆర్ఎస్ నాయకులు సందర్శించి పూలమాలలేసి నివాళు లర్పించారు.కుటుంబసభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ గుంటుక వెంకటొరెడ్డి, మాజీ చైర్మెన్ బెడుదూరి వెంకటొరెడ్డి, సర్పంచ్ మల్లారెడ్డి పాల్గొన్నారు.

నూతన పోలింగ్ స్టేషన్ ఏర్పాటుకు పరిశీలన

నవతెలంగాణ-నాంపల్లి

త్వరలో జరగబోయే సాధారణ ఎన్నికల కోసం నాంపల్లి మండలంలో నూతన పోలింగ్‌స్టేషన్ల ఏర్పాటు కోసం మండలంలోని జాన్‌తండా గ్రామపంచాయతీలోని ప్రాథమిక పాఠశాలను ఎన్నికల స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లీల మంగళవారం పరిశీలించారు.మండలంలో ప్రస్తుతం 43 పోలింగ్‌స్టేషన్లు ఉండగా మరొక మూడు జాన్‌తండా, సుంకిశాల, శర్భాపురం గ్రామాల్లో పోలింగ్‌స్టేషన్లను నూతనంగా ఏర్పాటు చేస్తామన్నారు.ఇప్పటివరకు జాన్‌తండా ప్రజలు నర్సింహులగూడెం, సుంకిశాల ప్రజలు బండ తిమ్మాపురం, శర్భాపురం ప్రజలు రేకొ్యాతండాలకు వెళ్లి ఓట్లు వేయాల్సిన పరిస్థితి ఉండేదన్నారు.ఈ గ్రామాల ప్రజలు వారి గ్రామంలో పోలింగ్‌స్టేషన్లు లేకపోవడం వలన సుమారు మూడు కిలోమీటర్ల దూరం వెళ్లి ఓట్లు వేయాల్సిన పరిస్థితి ఉండేదన్నారు.ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మునుగోడు శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సూచన మేరకు ఈ మూడు గ్రామాలలో నూతనంగా పోలింగ్‌స్టేషన్‌లు ఏర్పాటు చేయడం కోసం పరిశీలిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అంబటి ఆంజనేయులు, సర్పంచ్ సపావట్ కేస్లీ, అంగన్వాడీ టీచర్ జ్యోతి, మధు పాల్గొన్నారు.

లహరి మృతి పట్ల సంతాపం తెలిపిన ప్రముఖులు

నవతెలంగాణ-నిడమనూరు

మండలంలోని తుమ్మడం గ్రామానికి చెందిన కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు యడవెల్లి రంగశాయిరెడ్డి తనయుడు వల్లభరెడ్డి భార్య యడవల్లి లహరి గుండెపోటుతో ఇటీవల మృతి చెందడంతో మంగళవారం స్వగృహంలో ఆమె దినకర్మను నిర్వహించారు.సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి,ఎమ్మెల్యే నోముల భగత్, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, ఎంపీ కోమటిరెడ్డి వెంకటొరెడ్డి, కుందూరు రఘు



వీర్‌రెడ్డి, జయవీర్‌రెడ్డి, కేసీఆర్ ఫౌండేషన్ చైర్మెన్ కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి, రాంరెడ్డి దామోదర్‌రెడ్డి,కొండేటిమల్లయ్య, డీసీసీ అధ్యక్షులు శంకర్‌నాయక్, జెడ్పీటీసీ నందికొండ రామేశ్వరి లహరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మిషన్ భగీరథలో కార్మికులకు వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

అవంతిపురం మిషన్ భగీరథలో పనిచేస్తున్న తమకు వేతనాలు చెల్లించాలని కార్మికులు వేడుకుంటున్నారు.ఈ మేరకు మంగళవారం అవంతిపురం కార్యాలయంలో ఏఈకి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కార్మికుల యూనియన్ అధ్యక్షులు ధనావత్ వేణునాయక్ మాట్లాడుతూ మిషన్ భగీరథలో పనిచేస్తున్న తమకు 4 నెలల నుంచి వేతనాలు రాక అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికులు చాలీచాలని జీతాలతో కుటుంబాలు పోషించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.జీవో 60 ప్రకారం కార్మికులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సందీప్‌రెడ్డి, భాష, సాయి, రవి తదితరులు పాల్గొన్నారు.

గోదాములను పరిశీలించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-మిర్యాలగూడ

కస్టమ్ మిల్లింగ్ బియ్యాన్ని దిగుమతి చేసుకునేందుకు అవసరమైన గోదాములను అదనపు కలెక్టర్ శ్రీనివాస్ పరిశీలించారు.పట్టణ శివారు ప్రాంతాల్లో ఉన్న ఆర్ఎస్ గోదాములను డీఎస్ఓ వెంకటేశ్వర్లు సివిల్ సప్లై డీఎం నాగేశ్వరరావుతో కలిసి పరిశీలించారు.గోదాంలో ఖాళీ స్థలం వివరాలను అడిగి తెలుసుకున్నారు.కస్టమ్ మిల్లింగ్ బియ్యం దిగుమతికి అన్ని అనుమతులు వచ్చాయని చెప్పారు.బియ్యంలో పోషక విలువలను తప్పనిసరి ఉండే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, నిబంధనలు పాటించాలన్నారు.మిల్లింగ్ చేసిన బియ్యం ఎప్పటికప్పుడు గోదాములకు తరలించాలని సూచించారు.వచ్చిన బియ్యాన్ని గోదాములలో నిల్వ చేయాలని ఆదేశించారు.బియ్యం తరలింపును వేగవంతం చేయాలని మిల్లర్స్‌కు సూచించారు.ఈ కార్యక్రమంలో డీటీ సీఎస్‌జవేద్,ఆర్ఐ సురేందర్‌సింగ్, మిల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శి వెంకటరమణాచౌదరి, గుడిపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రభుత్వ పాఠశాలలో మూత్రశాలలు కరువు'

నవతెలంగాణ -ఆలేరురూరల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను ముస్తాబు చేస్తున్నామని చెప్పి మన ఊరి మనబడి కార్యక్రమం చేస్తున్నప్పటికీ విద్యార్థులకు కనీస మూత్రశాల సౌకర్యం కూడా లేకపోవడం బాధాకరమని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు సంగరి విక్రమ్ అన్నారు. మంగళవారం మండలంలోని గొలనుకొండ గ్రామంలో ప్రైమరీ , జెడ్పీహెచ్ఎస్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కోరారు. పాఠశాల స్లాబ్ పెచ్చులు ఊడిపోతున్నా పట్టించుకోవడంలేదన్నారు. వెంటనే పాఠశాల భవనాలకు మరమ్మతులుచేపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు జల్లి నాగరాజు, నవీన్ ,పరమేష్ ,రవి ,గణేష్, ప్రశాంత్, కార్యకర్తలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత్, శివ, రాహుల్‌లకు ఘన సన్మానం

నవతెలంగాణ- ఆలేరురూరల్

మండలంలోని గుండ్లగూడెం గ్రామ యూత్ అధ్యక్షులుగా ప్రశాంత్, ఉపాధ్యక్షులుగా శివ, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ గా రాహుల్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో మంగళవారం టీపీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య వారి నివాసంలో పూలమాల వేసి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ గంధ మల్ల అశోక్ ,మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వరరాజు, పట్టణ అధ్యక్షులు ఏజాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు లోకేష్, నాయకులు విజేందర్ రెడ్డి, వీర మల్లయ్య, అమృతం బాలరాజు, మహేష్ ,బన్నీ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల సంస్కృతీ, సాంప్రదాయాలకు ప్రతీక సీత్లా పండుగ

భువనగిరిరూరల్ : గిరిజన లంబాడీలకు సంస్కృతీ, సాంప్రదాయాలకు ప్రతీక సీత్లా భవాని పండుగ అని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కెతావత్ తిరుపతి నాయక్ అన్నారు. మంగళవారం భువనగిరి మండలంలోని ఆకుతోటబావితండ, పచ్చర్లబోడుతండా, రెడ్డినాయక్ తండాలలో బంజారాలు భక్తి శ్రద్ధలతో సీత్లా దాటుడు పండుగను లంబాడీలు ఘనంగా జరుపుకున్నారు. అంతకు ముందు భువనగిరి మండలంలోని ఆకుతోటబావితండ గిరిజన గ్రామ పంచాయతీల్లో లంబాడీలు భక్తి శ్రద్ధలతో లంబాడి వేషధారణలో ఊరి పొలిమేరలో ఏడుగురు భవాని దేవతలను ప్రతిష్ఠించి అలంకరించి గిరిజన సాంప్రదాయ ప్రకారం జొన్నలు పప్పు ధాన్యాలతో గుగ్గిలను పర్వాన్నాన్ని వనదేవతలకు నైవేద్యంగా పెట్టారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కెతావత్ సుగుణ శ్రీనివాస్, తాండా నాయకులు రాజు నాయక్, మాజీ ఎంపీటీసీ రాములు నాయక్, కుమార్ పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-అడ్డగూడూర్

తెలంగాణ గ్రామ రెవెన్యూ సహాయకులకు ముఖ్యమంత్రి కేసీఆర్ 20,555 మందికి పే స్కేల్ జీవో 81 విడుదల చేయడాన్ని హర్షిస్తూ తెలంగాణ వీఆర్ఏల హక్కుల సాధన సమితి రాష్ట్ర కో చైర్మెన్ దాసరి వీరన్న , మండల అధ్యక్షులు మేకల యాదగిరి ఆధ్వర్యంలో మంగళవారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వీఆర్ఏల సంఘం ఉపాధ్యక్షులు బందెల వీరస్వామి , బాలస్వామి, కృష్ణ , వెంకన్న, మల్లేష్, మహిళా విభాగం అధ్యక్షులు బండ మాధవి, స్వామి , నరసింహ , ఆంజనేయులు , పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద వీఆర్ఏలకు, వారసులకు ఉద్యోగాలు క్రమబద్దీకరణ చేస్తూ పే స్కేల్ జీవో విడుదల చేసినసందర్భంగా ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు చిత్రపటానికి మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పసుల రమేష్ ,జిల్లా కన్వీనర్ దేవిరాజు ,మండల అధ్యక్షులు ఆకుల రవి ,ఉపాధ్యక్షులు కొండ్ర గోవర్ధన్, చరణ్ సింగ్, మల్లేష్, ప్రకాశ్, బుదుమ నరేందర్, రజిత, రాధిక, తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : వీఆర్ఏ వ్యవస్థను రద్దుచేస్తూ, వీఆర్ఏ లని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా క్రమబద్దీకరణ చేస్తూ ముఖ్య మంత్రి కేసీఆర్ నిర్ణయం తీసుకోవడం పట్ల స్థానిక వీఆర్ఏలు హర్షం వ్యక్తం చేశారు. ఆలేరు పట్టణంలో వీఆర్ఏ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు నరసింహులు , ఆసిఫ్, ఉప్పలయ్య ,శ్రీనివాసు, కార్తీక్, బంగారయ్య పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్ పనుల పరిశీలన

ఆలేరురూరల్ : మండలంలోని పటేల్ గూడెం గ్రామంలో స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా సెంట్రల్ టీం అధికారులు మంగళవారం పరిశీలన చేయగా గ్రామం నూటికి నూరు శాతం అభివృద్ధి సాధించిందని గ్రామ సర్పంచ్ పులగం పద్మ యాదిరెడ్డికి సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు, ఏపీవో వెంకట కిషన్ ,పంచాయతీ కార్యదర్శి మీనా, ఇందిరా గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ఇలా.. ప్రయాణం ఎలా...

- టిప్పర్లు నడవడంతో రోడ్డు గుంతలు
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
- పట్టించుకోని అధికారులు పాలకులు

నవతెలంగాణ- ఆలేరు రూరల్



ఆలేరు మండలానికి కూతవేటు దూరంలో ఉన్న గుండ్ల గూడెం గ్రామ సమీపంలో శివ లాల్ తండా కు అనుకొని ఉన్న ఆలేరు జనగాం పాత హైవే రోడ్డు గుంతలు పడి నీళ్లు నిలిచి ప్రయాణం చేయాలంటే ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని చేయవలసి వస్తుంది ఈ రోడ్డు వెంబడి శ్రీనివాసపురం పటేల్ గూడెం గ్రామాల ప్రజలు నిత్యం వేలాది వాహనాలు నడుపుతూ ఉంటారు. ద్విచక్ర వాహనాలు నడుస్తే అంతత మాత్రమే ప్రమాదం జరుగుతుంది. కానీ శ్రీనివాసపురం గ్రామానికి ఆనుకోని ఉన్న క్రషర్ కంపెనీకి రోజు సుమారు 50 నుండి 100 బండ్లు టిప్పర్లు వెళ్లడంతో అధిక లోడు ఎక్కువై రోడ్డు అంతా గుంతలు గుంతలు గా తయారై నీరు నిలిచి ద్విచక్ర వాహనదారులకు చుక్కలు చూపిస్తున్నాయి. గుంతల నుండి పక్కకు వెళ్లి బండి నడపాలంటే అధిక లోడుతో ఉన్న టిప్పర్ గుంతల దిగడంతో నీళ్లు మీద చిల్లి గొడవలు అయిన సంఘటనలు ఉన్నాయి ఇంత జరుగుతున్న గ్రామాల పాలకులు అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వెంటనే ఆర్ అండ్ బి అధికారులు క్రషర్ టిప్పర్ వాహనాల పై చర్యలు తీసుకొని ఈ రోడ్డు వెంబడి నడవకుండా చూడాలని ప్రయాణికులు కోరుతున్నారు.

పనుల మీద పట్టణానికి ప్రయాణం

ఉదయం 4 గంటల నుండి ఆలేరు మండలానికి శ్రీనివాసపురం పటేల్ గూడెం గ్రామాలలో ఉన్నటువంటి పాలు ఆలేరు పట్టణంలో పోయడానికి పాడి రైతులు నిత్యం ప్రయాణం చేస్తూ ఉంటారు రోడ్డు అంత గుంతలు కావడంతో నానా ఇబ్బందులు పడుతూ మోటార్ వాహనాలకు లైటింగ్ వేసిన ప్రయోజనం లేకపోవడం పెద్ద వాహనాలు మీది మీదికి వస్తున్నాయని సైడ్ నుండి వెళ్లిపోదామంటే గుంతలు ఉన్నాయని వాహన దారులు చెబుతున్నారు ఉపాధి కోసం ఆలేరు మండలానికి నిత్యం వందలాది మంది వస్తూ ఉంటారు ఈ రోడ్డు వెంబడి గుంతలుగా ఉండి ఇబ్బందులు కలుగుతున్నాయని ప్రయాణికులు అంటున్నారు.

అధికారులు రోడ్డును పట్టించుకోవాలి

వెంటిక మధు పటేల్ గూడెం గ్రామస్తుడు

గుండ్ల గూడెం శివ లాల్ తండా పటేల్ గూడెం శ్రీనివాసపురం గ్రామాల ప్రజలు రోజు ఆలేరు మండలంలో ఎంపీడీవో కార్యాలయం ఎమ్మార్వో కార్యాలయానికి వస్తూ ఉంటారు ఈ రోడ్డు వెంబడి ప్రయాణికులు వెళ్లాలంటే ఇబ్బంది పడుతున్నారు ఇటీవల యాక్సిడెంట్లు అయి కాళ్లు చేతులు విరిగిన సంఘటనలు ఉన్నాయి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కూడా జరిగాయి ఆర్ అండ్ బి అధికారులు చొరవ తీసుకుని అధిక లోడు తో నడిచే టిప్పర్ వాహనాలను నిలిపివేయాలి రోడ్డు వెంబడి ఉన్న గుంతలను పూడ్చాలి.

కులవృత్తుల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేయాలి

నవతెలంగాణ-మోత్కూరు

కుల వృత్తిదారులను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ.లక్ష ఆర్థిక సాయం లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేయాలని చేనేత కార్మిక సంఘం యాదాద్రి జిల్లా ప్రధానకార్యదర్శి గుండు వెంకటనర్సు కోరారు. మంగళవారం మోత్కూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపికలోపారదర్శకంగా పాటించకుంటే అర్హులకు అన్యాయం జరుగుతుందన్నారు. పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామంటున్న ప్రభుత్వం రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు ఇష్టానుసారంగా వ్యవహరించి తమ అనుయాయులను ఎంపిక చేసి కుల వృత్తులపైనే ఆధారపడి జీవిస్తున్నవారికి అన్యాయం చేయవద్దని కోరారు. నిజమైన లబ్ధిదారులకు మేలు జరిగితే ప్రభుత్వం లక్ష్యం నెరవేరుతుందన్నారు. ఆయన వెంట నాయకులు జిల్లా నాందేవ్, వడ్డెపల్లి లక్ష్మణ్, జెల్లా సత్యనారాయణ, పసునూరి వీరయ్య ఉన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

నవతెలంగాణ -రామన్నపేట

భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో మండలంలోని శోభనాద్రిపురం గ్రామానికి చెందిన కడారి సతీష్‌కు రూ.60వేలు, కడారి మానస కు 42 వేలు, లక్ష్మాపురం గ్రామానికి చెందిన కూనూరు యాదగిరి కి 60వేలు సీఎం సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను మంగళవారం ఆ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరి మల్లారెడ్డి ,యువజన కాంగ్రెస్ నాయకులు బత్తుల నవీన్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కడారి శ్రీను, కొండ కింది నాగిరెడ్డి, ముక్కామల సతీష్, బత్తుల మత్స్యగిరి, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్‌స్తంభాలు తీగలని తొలగించాలని వినతి

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేరు బీరప్ప గుడి ఆవరణలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలు, కరెంటు తీగలు తొలగించాలని, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ మంగళవారం ఆలేరు కురుమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డికి ఆమె నివాసం వద్దా వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ నరసింహులు, వెంకటేష్, సంపత్, ఉపేందర్, శ్రీశైలం, రామ్మూర్తి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

హోటల్స్‌పై ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు

నవతెలంగాణ - భువనగిరి

భువనగిరి పట్టణం లోని పలు హోటల్స్ పై ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డాక్టర్ ఎం సుమన్ కళ్యాణ్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతి ఆకస్మికంగా దాడులు జరిపారు. హోటల్స్ అపరిశుభ్రత గమనించి శుభ్రంగా ఉంచాలని లేనిచో చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. వారి దగ్గర నుంచి ఆహారంశాంపిల్స్ ను సేకరించిహైదరాబాదులోని టెస్టింగ్ ల్యాబ్ కు పంపించారు. సేకరించిన ఆహారం శాంపుల్స్ కల్తీ అని తేలినట్లయితే దాని ఆధారంగా చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. ప్రజలకు అందించేఆహారపదార్థాలుశుభ్రంగా ఆరోగ్యవంతంగాఉండాలని సూచించారు. లేనిచో చట్టపరంగా చర్యలు తీసుకుంటామనిహెచ్చరించారు.

ధర్మభిక్షం విగ్రహ ఏర్పాటుకు స్థల పరిశీలన

నవతెలంగాణ -ఆలేరుటౌన్

సీపీఐ సీనియర్ నాయకులు మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మభిక్షం విగ్రహ ఏర్పాటు కోసం సీపీఐ జిల్లా కార్యదర్శి శ్రీరాములు ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని బైపాస్ వద్ద స్థల సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొలగాని సత్యనారాయణ, చెక్క వెంకటేష్, నల్లమాస తులసయ్య పాల్గొన్నారు.



యాదాద్రి భువనగిరి జిల్లాలో మోస్తారు వర్షం

నవతెలంగాణ - భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలో మంగళవారం ఒక మోస్తారు వర్షం కురిసింది.ఉదయం నుండి సాయంత్రం వరకు వర్షం కురుస్తుండడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మూసి పరివాహ కల్వర్టు అన్ని పొంగిపొర్లుతున్నాయి.రాకపోకలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి.చిరు వ్యాపారులు తమ వ్యాపారాలను తెరవలేదు. విద్యుత్తు అంతరాయం పలుమార్లు కలిగింది. వ్యవసాయ విద్యుత్ ఉద్యోగం పూర్తిగా తగ్గిపోయింది. పాతబడిన గుడిసెలు, గోడలు కూలిపోయాయి. బోనగిరిలో అత్యధికంగా మూడు మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా చౌటుప్పల్లో ఒక మిల్లీమీటర్ వర్షపాతం నమోదయింది. గ్రామపంచాయతీ కార్మికులు స్కూల్ స్వీపర్లు వర్షంలోనే తమ దీక్షలను కొనసాగించారు.

మారనున్న పాఠశాలల సమయ వేళలు

నవతెలంగాణ- ఆలేరుటౌన్

స్కూళ్ల సమయ వేళలకు రాష్ట్ర ప్రభుత్వం మార్పులకి శ్రీకారం చుట్టడంతో ఆలేరు ప్రాథమిక పాఠశాల ,ఉన్నత పాఠశాల విద్యార్థులకు సమయ వేళలు మారనున్నాయి.ప్రైమరీ స్కూళ్లు(1-5వ తరగతి) ఉ.9.30 నుంచి సా.4.15 వరకు, అప్పర్ ప్రైమరీ స్కూళ్లు (6-10వ తరగతి) ఉ.9.30 నుంచి సా.4.45 వరకు పనిచేయాలని ఆదేశించింది. అప్పర్ ప్రైమరీ స్కూళ్లలోని ప్రైమరీ స్కూళ్లకూడా ఉ.9.30 నుంచి సా.4.15 వరకే పని చేయాలి.హైదరాబాద్, సికింద్రాబాద్ మినహా రాష్ట్ర వ్యాప్తంగా స్కూళ్లలో ఇవే టైమింగ్స్ పాటించాలని ప్రభుత్వం ఆదేశించింది.

మోత్కూర్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మోత్కూరు

మోత్కూరు ప్రెస్ క్లబ్ నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక ఆర్యవైశ్య భవన్ లో ప్రెస్ క్లబ్ సభ్యుల సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవసలహాదారులుగా కాయితాల నర్సిరెడ్డి, వెలిమినేటి జహంగీర్, అధ్యక్షునిగా ఎస్ఎన్.చారి,ప్రధానకార్యదర్శిగా మోత్కూరు ప్రదీప్ శర్మ, ఉపాధ్యక్షునిగా గుంటి అయిలయ్య, సహాయ కార్యదర్శిగా పంగ నర్సింగరావు, కోశాధికారిగా దబ్బెటి సోంబాబు, కార్యవర్గ సభ్యులుగా కూరెళ్ల వెంకటేష్, ఈదునూరి కృష్ణ, కాపర్తి సైమన్, దబ్బెటి రమేష్, గాదెనబోయిన నాగరాజు, గుండు ప్రసాద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఎస్ఎన్. చారి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం, ప్రెస్ క్లబ్ అభివృద్ధికి అందరి సహకారంతో కృషి చేస్తానన్నారు. అనంతరం నూతన కమిటీసభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు చేపూరి అనిల్, ఎండి.షాకీర్, బొడిగెశ్రీహరి, ఆకవరం శ్రీనివాస్ చారి, మాశెట్టి వెంకన్న, వారాల రాకేష్, గంట శ్రీనివాస్ రెడ్డి, అవిశెట్టియాదగిరి, బోయిని వెంకన్న, కూరెళ్ల విష్ణు, జిట్ట రాములు, బిక్షపాటి మహేందర్ రెడ్డి, నర్రె సురేష్, ముశం శ్రీను, గోపాల్దాస్ సాయి, పోచం కన్నయ్య తదితరులు పాల్గొన్నారు. .

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని శ్రీ సత్యదేవ సహిత అయ్యప్పస్వామి దేవాలయంలో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న దానయ్య ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. దానయ్య వైద్యఖర్చుల నిమిత్తం దేవాలయకమిటీ, అయ్యప్ప భక్తులు ఏర్పాటుచేసిన రూ.65వేలు, వంటసామాగ్రిని మంగళవారం దానయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయకమిటీ అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, చింతల సాయిలు, కామిశెట్టి భాస్కర్, తూర్పాటి శంకర్, అంతటి రాముగౌడ్, సుక్క సుదర్శన్, మెండె మల్లేశ్ పాల్గొన్నారు.



ఫ్లైఓవర్ కింద నీరు నిల్వ

- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

మోతె :సూర్యాపేట రహదారి మార్గంలో ఇటీవల నాలుగు లైన్ల రోడ్లు నిర్మించారు.ఆ రహదారి మార్గంలో రాఘవపురం ఎక్స్‌రోడ్డు వద్ద ఉన్న ఫ్లైఓవర్ కింద వర్షానికి నీళ్లు నిలిచి కంపు కొడుతున్నాయని గ్రామస్తులు తెలుపుతున్నారు కింది భాగంలో ఉన్న సైడ్ రోడ్లకు ఉన్న కాల్వకు నీళ్లు వెళ్లిపోయేలా ఫ్లైఓవర్ కింద డౌన్ చేస్తే వరద ఆ కాల్వలోకి వెళ్ళిపోయేదని తెలుపుతున్నారు.వారం రోజులుగా కురుస్తున్న వర్షానికి నీళ్లు నిలిచిపోయిన హైవే సిబ్బంది పట్టించుకోవడం లేదని విమర్శలు వినవస్తున్నాయి.ఇంజనీర్ల తప్పిదం వలనే ఇలా జరిగిందని గ్రామస్తులు, ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.వెంటనే చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఆర్‌డీఓను కలిసిన యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు

కోదాడరూరల్:యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ రెవ డాక్టర్ వి యేసయ్య ఆధ్వర్యంలో నూతన ఆర్డీవో గా వచ్చిన సూర్యనారాయణను ఆర్డీవో కార్యాలయంలో ఆ సంఘం నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సత్కరించారు.పట్టణ అభివృద్ధికి ఎంతో కృషి చేసి గొప్ప సేవలు చేయాలని కోరుతూ ఆయన కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో పౌలు చారీ, ప్రభుదాస్, రమేష్, గుడిబండ యేసయ్య అబ్రహమ్, వినోద్, అమోస్, మారటీన్, ఇజ్రాయెల్, రవితేజ, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా సూర్యం

కోదాడరూరల్:టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శిగా నంబూరి సూర్యం ఎన్నికయ్యారు.మంగళవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ దానికి సంబంధించిన ఉత్తర్వులను జారీ చేశారు.ఈ సందర్భంగా సూర్యం మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడికి, రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు, ధన్యవాదాలు తెలిపారు.

అంబేద్కర్ విగ్రహానికి మసిపూసిన వారిపై చర్యలు తీసుకోవాలి

పెన్‌పహాడ్:మండలపరిధిలోని పొట్లపహాడ్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి గుర్తుతెలియని వ్యక్తులు మసిపూసిన బూడిద పూసిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది.కాగా ఇటువంటి దుశ్చర్యకు పాల్పడిన అసాంఘిక శక్తులను వెంటనే పట్టుకుని వారిపై దేశద్రోహం కేసు నమోదు చేయాలని టిఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు పుట్టల శ్రవణ్ కుమార్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా విగ్రహం ముందు పెద్దఎత్తున ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు జరగకుండా నిందితులను పట్టుకొని శిక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామినేని పుష్పావతి కృష్ణయ్య, ఎంపీటీసీ మేకపోతుల సైదమ్మసీతారాములు, హిమాకర్‌రెడ్డి, సైదులు, నాగార్జున, మల్లికార్జున, రాకేష్, రాంబాబు, సోమేశ్వర్, సైదులు, తరుణ్, చంటి, ఆసిఫ్, షాజీ, శంకర్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యం

ఆత్మకూరు ఎస్ :మండలంలోని కోటపహాడ్ గ్రామానికి చెందిన మద్దెల సరిత ఈనెల 23న మధ్యాహ్నం సూర్యాపేటలో మాంటిసోరి స్కూల్ నందు చదువుకుంటున్న తన కొడుకు, కూతురును చూడడానికి వెళ్లి తిరిగి రాలేదు.ఆమె భర్త నాగరాజు ఫిర్యాదు మేరకు ఎస్సై వెంకట్‌రెడ్డి మిస్సింగ్ కేసు నమోదు చేశారు.

కాంట్రాక్ట్,అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

సూర్యాపేటకలెక్టరేట్:సూర్యాపేట జిల్లాలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి, సమాన పనికి సమాన వేతనం అందజేయాలని ఐఈఆర్‌పీ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.మంగళవారం కలెక్టరేట్‌లో వేతనాలు పెంచాలని కరపత్రాలు విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్ష అభియాన్‌లో15 ఏండ్ల నుండి కాంట్రాక్టు ,ఔట్సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగస్తులందరికీ మినిమం టైం స్కేల్‌తో పాటు ఉద్యోగ భద్రత సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీదేవి, సీఆర్టీ కమల, సీఆర్టీ రవికుమార్, సీఆర్పీ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

కోడూరు-కొమ్మల వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి



నవతెలంగాణ-అర్వపల్లి

తుంగతుర్తి నియోజకవర్గంలోని జాజిరెడ్డిగూడెం మండలం కోడూరు గ్రామంలో కోడూరు నుండి కొమ్మాల నుంచి సూర్యాపేటకు వెళ్లే రహదారిలో వాగుపై బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని టీపీసీసీ అధికార ప్రతినిధి అన్నపర్తి జ్ఞానసుందర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన వాగు నిర్మాణం వద్దకు వెళ్లి పరిశీలించిన అనంతరం మాట్లాడారు.ప్రవాహం భారీగా ఉంది ఇక్కడ బ్రిడ్జి మంజూరు చేయాల్సిన అవసరం ఉందన్నారు.ప్రజలు సూర్యాపేటకు హాస్పిటల్‌కు వెళ్లాలన్న, విద్యార్థులు కళాశాలకు వెళ్లాలన్నా, ఉపాధ్యాయులు పాఠశాలకు వెళ్లాలన్నా, ఈ గ్రామం నుండి మరో గ్రామానికి కూలి పనులకు వెళ్లాలన్నా ఇబ్బందికరంగా ఉందన్నారు.కాంగ్రెస్‌కు ఓటేసి గెలిపిస్తే కోడూరు నుండి కొమ్మలకు వెళ్లే రహదారిలో వంతెన నిర్మాణం సంగెం నుండి కోడూరు నుంచి సూర్యాపేటకు వచ్చే రహదారిలో నీటి ప్రవాహం ఉధృతంగా సాగే రోడ్డు మీద వంతెనలు నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకుడు నిమ్మనగోటి సురేష్, నాయకులు సిద్ధిరాంయాదవ్, కోడూరు గ్రామ నాయకుడు సారంగం సతీష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షునిగా గోపియాదవ్

నవతెలంగాణ-గరిడేపల్లి

ఉత్కంఠ భరితంగా సాగిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్ష ఎన్నికల్లో మున్న మధు యాదవ్ పై 24 ఓట్లతో ఘనవిజయం సాధించి జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన గరిడేపల్లి మండలంలోని వెంకటరాంపురం గ్రామానికి చెందిన కుర్ర గోపి యాదవ్ కు రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ఎన్నిక నియామక పత్రాన్ని అందజేసి జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైనందుకు కుర్ర గోపి యాదవ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన కుర్ర గోపి యాదవ్ మాట్లాడుతూ భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సూర్యాపేట జిల్లా అధ్యక్ష ఎన్నికల్లో నాపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించి అద్భుతమైన మెజారిటీని అందించిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి సూర్యాపేట జిల్లా మండల నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ మీరు నా పై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ గారి ఆదేశాను సారం జిల్లాలో సంఘం బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు త్వరలోనే రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ తో చర్చించి జిల్లా నూతన కార్యవర్గాన్ని ప్రకటించడంతోపాటు జిల్లాలో ఉన్న అన్ని మండలాల్లో నూతన కార్యవర్గాలను ఏర్పాటు చేస్తానని తెలిపారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్



నవతెలంగాణ-కోదాడరూరల్

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ పనిచేస్తుందని ఎంపీపీ చింతా కవితా రాధారెడ్డి అన్నారు.మంగళవారం మండల పరిధిలో నల్లబండగూడెం గ్రామానికి చెందిన పార్టీ క్రియాశీల కార్యకర్త యరమాల ఉపేందర్ కొద్ది నెలలకిందే ప్రమాదవశాత్తు మరణించగా, ఆయన భార్య ఉపేంద్రమ్మకు పార్టీ సభ్యత్వ బీమా రూ.2 లక్షల చెక్కును అందజేసి మాట్లాడారు. కాగా అతని భార్య ఉపేంద్రమ్మ పార్టీకి, పార్టీ అధినేతలు కేసీఆర్, కేటీఆర్, ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ యరమాల సుశీల బెంజిమెన్, ఎంపీటీసీ యరమాల క్రాంతి, మండలయూత్ ప్రధాన కార్యదర్శి కంచుకంటి గోపి,గ్రామశాఖ అధ్యక్షులు బట్టు కోటేశ్వరరావు,వార్డు సభ్యులు ప్రగడ వెంకటేశ్వర్‌రావు, గోసుగోపి, శేఖర్, భద్ర, తదితరులు పాల్గొన్నారు.

సాంబశివరావు మూడో వర్ధంతి

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలకేంద్రంలో దళిత బహుజన ఉద్యమకారుడు, కులవర్గ పోరాటాలకు నూతన సిద్ధాంతాన్ని అందించిన ఉద్యమకారుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులను హత్యలను,అత్యాచారాలను చుండూరు, కారంచేడు వేంపేట అనేక మారణకాండలను ప్రశ్నించి, పోరాటం చేసి వారికి అండగా ఉన్న నాయకుడు, ఉద్యమ నాయకుడు ఉస సాంబశివరావు మూడో వర్ధంతి కార్యక్రమాన్ని తిరుమలగిరి క్రాస్ రోడ్‌లో పూలే అధ్యయన వేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పూలే అధ్యయన వేదిక రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య, సుభద్ర అఖిలభారత విప్లవ సంఘం మహిళా నాయకురాలు,పత్తేపురం యాదగిరి జంబుద్వీప జన సమితి రాష్ట్ర కన్వీనర్,కందుకూరి సోమన్న మాదిగ, ఎంఎస్పీ ఉమ్మడి నల్గొండ జిల్లా కోఆర్డినేటర్,నల్గొండ జిల్లా ఇన్‌చార్జి కడెం లింగయ్య, ఎండి.సర్వర్, జెర్రిపోతుల యాదగిరి, జంపాల సోమన్న, కొత్తగట్టు యాదగిరి, మహేశ్, వెంకన్న పాల్గొన్నారు.

ఎమ్మార్సీభవనానికి ఎంపీపీఎస్ పాఠశాల తరలింపు

నవతెలంగాణ-నాగారం



మండల పరిధిలోని విజయనగర్ కాలనీలో ఉన్న ఎంపీపీఎస్ పాఠశాల శిథిలావస్థకు చేరి వర్షపు నీటికి తడవడంతో కూలుతుందన్న భయంతో మండల విద్యాధికారి బాలు నాయక్ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి జి.శోభారాణితో కలిసి మంగళవారం ఎంపీపీఎస్ పాఠశాలకు తాళం వేసి ఎమ్మార్సీ భవనంలోకి పిల్లలను, పాఠశాల సామగ్రిని తరలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల భవనం శిథిలావస్థకు చేరడంతో ఎమ్మార్సీ భవనానికి తరలించామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ దార శ్రీనివాస్, ఉపాధ్యాయురాలు కవిత, పంచాయతీ కార్యదర్శి శోభన్ తదితరులు పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-నేరేడుచర్ల

వీఆర్‌ఏలకు పేస్కేల్ వర్తింపజేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం, వాటిని సీఎం కేసీఆర్ స్వయంగా తమకు అందించడం పట్ల వీఆర్‌ఏలు హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుటసీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏలు పిచ్చమ్మ,లక్ష్మీ,రఘానీ్స్, చంద్రకళ, రాధ,మణి, శోభా, బుర్రి అప్పయ్య,ఖాదర్,షైక్ సైదా,అనిల్,అంతయ్య,నాగయ్య,నాగు,వాస సైదులు తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : రెవెన్యూ శాఖలో పని చేస్తున్న వీఆర్‌ఏలను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తిస్తూ జీవోను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం పట్ల వీఆర్‌ఏ సంఘం ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి తహసీల్దార్ కార్యాలయంలో పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏల సంఘం మండల అధ్యక్షులు సంధ్యారాణి, ఎన్.వీరేష్, ఎన్.విజయ్, సీహెచ్.వీరయ్య, సంధ్య, శ్రీనివాస్, ఎం.ఆనందం, సలీం,భాషా, నవ్య ఫరీదా, రాములమ్మ,శోబ, సరిత,శివ, సౌజన్య, పుల్లమ్మ, సుభద్ర పాల్గొన్నారు.

శిథిలావస్థలో ఉన్న తరగతి గదులలో బోధించొద్దు

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో రాబోయే 4 రోజులు జూలై -28 వరకు అతి భారీ వర్షాల వల్ల కూలిపోయే స్థితిలో ఉన్న తరగతి గదులు, నిర్మాణంలో ఉన్న గదుల్లో విద్యార్థులను అనుమతించొద్దని ఎంఈఓ ధారాసింగ్ తెలిపారు.మంగళవారం మండలంలోని ఆత్మకూర్ జెడ్పీహెచ్ఎస్ నెమ్మికల్,పీఎస్ ఏనుబాముల పాఠశాలలను పరిశీలించారు. శిథిలావస్థలో ఉన్న తరగతి గదులకు తాళాలు వేయించారు.ఈ నెల 28 వరకు భారీవర్షాలు ఉన్నందున్న అప్రమత్తంగా ఉండాలన్నారు.

శతాధిక వృద్ధురాలు మృతి

నవతెలంగాణ-మద్దిరాల

మండల కేంద్రానికి చెందిన వడ్డాణం ఉత్తరమ్మ (105).ఆమెకి ఆరుగురు సంతానం. ముగ్గురు కుమారులు. ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. వడ్డాణం సత్యనారాయణ,వడ్డాణం రవీందర్ ,ప్రభాకర్‌లు వీరి కుటుంభం మొత్తం యాభై మందికి పైగా ఉన్నారు. వడ్డాణం ఉత్తరమ్మ సోమవారం రాత్రి మృతి చెందింది.ఆమెకు వంద సంవత్సరాలు దాటిన అనారోగ్య సమస్యలు లేకుండా జీవితం కొనసాగించిందని గ్రామస్తులు కొనియాడారు. మంగళవారం సూర్యాపేట మాజీ మున్సిపల్ చైర్మెన్ జుట్టు కొండ సత్యనారాయణ ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో అంగిరేకుల నాగార్జున, ఎంపీటీసీ మార్త అనిత కృష్ణమూర్తి,ముత్తినేని రమేశ్, మనోహర్, రవీందర్, వడ్డాణం కిరణ్, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

లచ్చీరాంనాయక్ మృతి కమ్యూనిస్టులకు తీరని లోటు

మద్దిరాల: నికార్సైన సీపీఐ(ఎం) నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు లచ్చీరాంనాయక్ మృతి కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తొట్ల ప్రభాకర్‌గౌడ్ అన్నారు.మంగళవారం చౌళ్ళతండా గ్రామంలో కుటుంబసభ్యులను పరామర్శించారు.ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో నల్లగుంట అయోధ్య ,తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ



గీత కార్మికుల హక్కుల కోసం పోరాడాలి

- కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ గౌడ్

నవతెలంగాణ -చండూర్

గీత కార్మికుల హక్కుల కోసం పోరాడాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ గౌడ్ అన్నారు. మంగళవారం చండూరు మండల పరిధిలోనినేర్మట గ్రామంలో ఖర్జూర ఈత మొక్కల పంపిణీ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు ఖర్జూర, ఈత మొక్కలను వాటిని పెంచి సంరక్షించుకోవాలని కోరారు. పట్టా భూమిలో తనకు తాటి చెట్టు ఉందని, తాటి చెట్టు ఎక్కవద్దని కొంతమంది బెదిరిస్తున్నట్లు తెలిపారు. ప్రతి సొసైటీకి 560 జీవో ప్రకారం ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. కుల వృత్తిదారులకు ప్రభుత్వ ఇస్తామన్న లక్ష రూపాయల ఆర్థిక సాయం చేయాలని కల్లుకు మార్కెట్, నీరా, తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమలకు బడ్జెట్లో ప్రభుత్వం ఐదు వేల కోట్లు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసంఘం గ్రామ శాఖ అధ్యక్షులు బుర్కల అంజయ్య గౌడ్, కట్ట స్వామి, బండమీది వెంకన్న, కట్ట శివ బురుకల యాదయ్య, బొడిగె యాదయ్య గౌడ్,దోటి లింగయ్య, మాధగోని హనుమంతు,కొంపెల్లి శంకర్ గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ అనిమల కిరణ్తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ చిరుమర్తి యాదయ్యకు స్వల్ప అస్వస్థత

జెడ్పీచైర్మెన్ బండ నరేందర్ రెడ్డి పరామర్శ

నవతెలంగాణ -నార్కట్‌పల్లి

మండల పరిధిలోని బ్రాహ్మణ వెల్లెంల ఎంపీటీసీ చిరుమర్తి యాదయ్య మంగళవారం స్వల్ప అస్వస్థకు గురయ్యారు. వెంటనే కుటుంబ సభ్యులు స్థానిక కామినేని హాస్పిటల్ లో చికిత్స నిమిత్తం చేర్పించారు. ఈ విషయం తెలియగా,నే జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి . వెంటనే స్పందించి హాస్పిటల్ వెళ్లి పరామర్శించి అతని ఆరోగ్య పరిస్థితి ని వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.అనంతరం కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించిన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి ,స్థానిక ఎంపీపీ సూదిరెడ్డి నరెందర్ రెడ్డి , నాయకులు చిరుమర్తి మనోజ్ , రైతు బందు మండల అధ్యక్షులు యానాల అశోక్ రెడ్డి , ఎంపీటీసీ పుల్లెంల ముత్తయ్య ,నాయకులు ప్రజ్ఞాపురం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పించిన శాసనమండలి చైర్మెన్

నవతెలంగాణ -చిట్యాల టౌన్

చిట్యాల పట్టణ కేంద్రంలో ప్రముఖ వ్యాపారవేత్త వాస విద్యాసాగర్, వార్త విలేకరి వాస రామ్మోహన్ ల మాతృమూర్తి శేఖరమ్మ మరణించింది. ఆమె మృతదేహానికి శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య , మిర్యాల గూడ ఎమ్మెల్యే నల్లబోతూ భాస్కర్ రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, గుండెబోయిన సైదులు ,పొన్నం లక్ష్మయ్య, సిపిఐ ఎం నాయకులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, శీలా రాజయ్య, నార బోయిన శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

గ్రూప్ 2 పరీక్షను వాయిదా వేయాలి

నవతెలంగాణ- నకిరేకల్

ఆగస్టు 29,30 తేదీలలో జరిగే గ్రూప్ 2 పరీక్షను వాయిదా వేయాలని ఎస్ ఎస్ యు ఐ నియోజకవర్గ ఇన్చార్జి అల్లి అంజన్ యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గురుకుల పాఠశాల ఉపాధ్యాయ నిరామక పరీక్ష ఆగస్టు మొదటివారం నుంచి 23 వరకు నిర్వహిస్తుండగా తిరిగి వెంటనే అదే నెలలో గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించడం వల్ల అభ్యర్థులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. అందువల్ల గ్రూప్ 2 పరీక్షను వాయిదా వేయాలని కోరారు.

కోమటిరెడ్డి పై చేసిన వ్యాఖ్యలకు ఖండన

నవతెలంగాణ -నకిరేకల్

భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి పై కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను టిపిసిసి రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ ఖండించారు. కుంభం అనిల్ రెడ్డిని యాదాద్రిభువనగిరి జిల్లా అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీ గౌరవంగా నియమించి భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్టు ఇచ్చి మళ్ళీ ఇప్పుడు ఇన్చార్జ్ గా ఉంచి గౌరవిస్తే పార్టీకి వెన్నుపోటు పొడుస్తూ పార్టీ మారటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. భువనగిరి లో గెలుస్తాననే నమ్మకం లేక అవతల పార్టీలోకి మారాడన్నారు.నువ్వు పోయినంత మాత్రాన పార్టీకి వచ్చిన నష్టం ఏమీలేదన్నారు. కోమటిరెడ్డి పై అసత్య ప్రచారం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

ప్రమాదాల నివారణకు సేఫ్టీ మోకులు

- కల్లుగీత కార్పొరేషన్ చైర్మెన్ పల్లె రవి కుమార్ గౌడ్

నవతెలంగాణ- నకిరేకల్

కల్లుగీత కార్మికుల ప్రమాదాల నివారణ కోసం సేఫ్టీ మోకులకు రూపకల్పన జరుగుతుందని రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ చైర్మెన్ పల్లె రవి కుమార్ గౌడ్ తెలిపారు.. ప్రయోగాత్మకంగా త్వరలో అందివ్వనున్నట్లు తెలిపారు. మంగళవారం పట్టణం లోని గౌడ సంఘం భవనంలో జరిగిన కట్టంగూరు, శాలిగౌరారం, నకిరేకల్, కేతేపల్లి మండలాల కల్లుగీత సొసైటీల అధ్యక్షులు, ముఖ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడారు. అనంతరం ఇటీవల తాడిచెట్టు పై నుండి ప్రమాదవశాత్తు జారీ మృతి చెందిన గీత కార్మికుడు కాసుల శ్రీరాములు కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయంగా రూ. 25 వేలు, కేతపల్లి మండలం ఇనుపాముల గ్రామానికి చెందిన తండు జానయ్య భార్య శ్రీదేవికి రూ. 15 వేల చెక్కును అందజేశారు. నకిరేకల్ కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కొండ జానయ్య గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ యూసుఫ్, నకిరేకల్ ప్రోహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్ పెక్టర్ శేఖర్ , సబ్ ఇనస్పెక్టర్ ఇరుగు రామకృష్ణ, కౌన్సిలర్స్ కొండ శ్రీను గౌడ్, చేవుగోని శ్రీను గౌడ్, వివిధ గ్రామాల సొసైటి అధ్యక్షులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ -నకిరేకల్

బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ 5వ, 6 వ వార్డుల నుండి 80 మంది మహిళలు వివిధ పార్టీల కార్యకర్తలు ఎమ్మెల్యే చిరుమర్తి సమక్షంలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కెసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమం అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ లో చేరుతున్నారన్నారు దేశంలో ఎక్కడా అమలు చేయని సంక్షేమ పథకాలను రాష్టంలో అమలు చేస్తూ సబ్బండ వర్గాలకు లబ్ది చేకూరుస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నరన్నారు. పాత, కొత్త తేడ లేకుండా కార్యకర్తలు కలసికట్టుగా పనిచేసి మూడోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చేలా కృషి చేయాలన్నారు. పార్టీలో చేరిన వారిలో మాతంగి రజిత, గాదె సుశీల, నకిరేకంటి ప్రసన్న, సునీత, బోస్క రేణుక, తీగల లలిత, వంటపాక వెంకటమ్మ, జిల్లా ప్రమీల, వంటపాక మారెమ్మ, గాదె వెంకటేష్, వంటేపాక పుష్ప, రేణుక, ఎల్లమ్మ, మండలం పద్మ, గూడపురి సైదమ్మ తదితరులు ఉన్నారు.

కల్యాణ లక్ష్మీ పేదలకు వరం లాంటిది .

నవతెలంగాణ కేతెపల్లి

కళ్యాణ లక్ష్మీ పథకం పేదలకు వరం లాంటిది అని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. కేతపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 32 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను , ఎస్సీ కార్పొరేషన్ లబ్దిదారులకు చెక్కులను, బొప్పారం గ్రామంలోని లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలను అందజేశారు . ఈ కార్యక్రమం లో నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి జడ్పిటిసి బొప్పని స్వర్ణలత వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలల పనివేళల మార్పును ఉపసంహరించాలి

నవతెలంగాణ -చిట్యాల టౌన్

ప్రాథమిక, ప్రాథమికోన్నతపాఠశాలల పని వేళలను ఉదయం 9 గంటలకు బదులుగా 9:30 గంటలకు ప్రారంభించడం అశాస్త్రీయమని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అభిప్రాయపడుతుందని ఆ సంఘం చిట్యాల మండల అధ్యక్షులు బొప్పని యాదయ్య, ప్రధాన కార్యదర్శి నాగయ్య మంగళవారం ఒక ప్రకటనలో అన్నారు. సమయం మార్చడం ఉపాధ్యాయులకు ఉపయోగపడవచ్చును గాని విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఏమాత్రం ఉపయోగపడదని వారు అన్నారు. పని వేళలు మార్చాలంటే విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయాలను సేకరించి నిర్ణయించాల్సి ఉంటుందని అన్నారు, విద్య హక్కు చట్టం అమలులోకి వచ్చిన సందర్భంలో ఆ విధంగా చర్చించి నిర్ణయించిన ,ప్రస్తుత వేళలను ఏమాత్రం చర్చ లేకుండా మార్పు చేయడం విచారకరమని అన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవినీతిని ఎండగట్టాలి

టీపీసీసీ జనరల్ సెక్రెటరీ చలమల్ల కృష్ణారెడ్డి

నవతెలంగాణ-మర్రిగూడ



కాంగ్రెస్ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవినీతిని ప్రజల్లోకి తీసుకెళ్లి వివరిస్తూ ఎండగట్టాలని టీపీసీసీ జనరల్ సెక్రెటరీ చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు.మంగళవారం మండలకేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రజల సొమ్ము దోచుకోవడంలో బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీల ధోరణి ఒక్కటేనన్నారు.కాంగ్రెస్ అధికార రావాలంటే కాంగ్రెస్ కుటుంబసభ్యులంతా ఐక్యమత్యంతో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఈ సందర్భంగా దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముద్దం నర్సింహాగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నక్క తిరుపతయ్య, ఉపాధ్యక్షులు వెన్నమనేని సుధాకర్‌రావు, ప్రధాన కార్యదర్శి సిద్దాపురం జంగయ్య పాల్గొన్నారు.



27న కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలి

కేవీపీస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్

నవతెలంగాణ -చండూర్

ఈనెల 27న కలెక్టరేట్ ముట్టడిని గ్రామపంచాయతీ కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కేవీపీస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో చేపట్టిన కార్మికుల సమ్మె శిబిరాన్ని సందర్శించి ఆయన సంఘీభావం మాట్లాడారు. కార్మికులకు వెంటనే కనీస వేతనం అమలు చేయాలని, కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని, ప్రమాదకరమైన మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మోగదాల వెంకటేశం, గ్రామపంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ఏర్పుల సైదులు, లక్ష్మణ్, దొట్టి సునీత, ఇరిగి పుషమ్మ, రాములమ్మ, పుల్లమ్మ, యాదమ్మ,గడ్డం భిక్షం, చారి,దనమ్మ నారపక కలమ్మ లింగమ్మ, కొండల్‌పాల్గొన్నారు.



కేతెపల్లి : కేతేపల్లి మండలంలో గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె మంగళవారం 20వ రోజు కొనసాగింది.ఈ సమ్మె కు కొప్పోలు గ్రామ సర్పంచి చింతమల్ల అశ్విని సంఘీభావం తెలిపారు.తమ డిమాండ్స్ అయిన మల్టీ పర్పస్ విధానం రద్దు కనీస వేతనం పెంపుదల గురించి చేస్తున్న ఈ సమ్మెను ప్రభుత్వం పట్టించుకోనందుకు నిరసనగా ఈనెల 27న జరిగే నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం జరిగే ధర్నా కార్యక్రమంలో భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు ఏడాకుల కోటయ్య కార్యదర్శి జి ఆశీర్వాదం ఏం సైదులు ఎం వెంకన్న పి వెంకటాచారి టి సైదులు కే సైదులు పి సైదులు ప్రభాకర్ తానిష్ కళ్యాణ్ జ్యోతి శోభ దిలీప్ రమణ నాగమణి ఎం జానయ్య వీ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



కట్టంగూర్ : సమస్యల పరిష్కారం కొరకు పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారం 20 రోజుకు చేరుకుంది సందర్భంగా మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు మండల అధ్యక్షులు కత్తుల రామలింగయ్య,మండల ప్రధాన కార్యదర్శి పొన్న అంజయ్య,కానుగు వెంకన్న,తాటి కొండయ్య,భాగ్యరేక,గునుగుంట్ల వెంకటయ్య,ఏకుల యాదమ్మ,మేడి అంజమ్మ,చిలుముల రవి,చిలుముల వెంకన్న,గోపయ్య,ఊట్కూరి సైదులు,నాగయ్య,వినోద్ మల్లేష్,పార్వతమ్మ,మైసయ్య,రత్నం, మునుగోటి అంజయ్య, లింగుస్వామి ,కాసర్ల స్వప్నా ,నర్సింగు శ్రీను ఉన్నారు

నల్లగొండ కలెక్టర్‌గా ఆర్‌వీ.కర్ణన్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లా కలెక్టర్‌గా ప్రస్తుత కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్‌ను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఇప్పటివరకు జిల్లా కలెక్టర్ గా పనిచేసిన టి.వినయ్ కృష్ణారెడ్డిని జనరల్ అడ్మినిస్ట్రేషన్ శాఖలో రిపోర్ట్ చేయాలని సూచించారు. కాగా 2012 ఐఏఎస్ బ్యాచ్, తమిళనాడు రాష్ట్రానికి చెందిన ప్రస్తుత నూతన కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ ఈస్ట్ గోదావరి అదనపు కలెక్టర్‌గా, చిత్తూరు జిల్లా మదనపల్లి సబ్‌కలెక్టర్‌గా ఆదిలాబాద్ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా, మంచిర్యాల కలెక్టర్‌గా చేసి మంగళవారం వరకు కరీంనగర్ కలెక్టర్‌గా కొనసాగారు. ప్రస్తుతం నల్గొండ జిల్లా కలెక్టర్‌గా ప్రభుత్వం నియమించడంతో రెండు రోజుల్లో బాధ్యతలు చేపట్టనున్నారు.





ఇంటింటికి మొక్కలు పంపిణీ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

హరితహారం సందర్భంగా మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో 5వ వార్డ్ కౌన్సిలర్ పున్న గణేష్ సమక్షంలో మంగళవారం ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. పట్టణంలోని మిర్యాలగూడ రోడ్ల గల మహిళా ప్రాంగణం తదితర ప్రాంతాలలో ఇంటింటికి జామ, దానిమ్మ, బొప్పాయ, మామిడి మొక్కలను పంపించేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని, నల్లగొండను హరిత నల్లగొండ గా మార్చడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎస్.రవీందర్, పారిశుధ్యం, మెప్మా ఆర్పీలు, హరితహారం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వపాఠశాలలకు డ్యూయల్ డెస్క్ బెంచీలు బహూకరణ

నవతెలంగాణ-చండూరు

మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థుల కోసం మంచి కంటి గోపమ్మ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 150 డ్యూయల్ డెస్క్ బెంచీలు మండల విద్యాధికారి ఎలికట్టే గురువారావు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ట్రస్ట్ ఆధ్వర్యంలో బెంచులు బహుకరణ చేయడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ మంచు కంటి వెంకటరమణ . నాయబ్ తాసిల్దార్ %దీ%.వరప్రసాద్. ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యాయుల సిబ్బంది, సిఆర్పి సైదులు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ-భువనగిరి రూరల్

తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల నందు గెస్ట్ ఫ్యాకల్టీగా పనిచేయుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు యాదాద్రి భువనగిరి జిల్లా డీసీఓ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని టీఎస్ డబ్ల్యూ ఆర్ ఐ ఈ ఎస్ ఏడు పాఠశాలలో గెస్ట్ ఫ్యాకల్టీ పార్ట్ టైం బోధన సిబ్బంది నియామకం కోసం జూలై 27 గురువారం టిఎస్ డబ్ల్యూ ఆర్ఐఈఎస్ భువనగిరి నందు దరఖాస్తు చేసుకునే వారితో డెమో క్లాసులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఖాళీలు భువనగిరిలో జేఎల్ జువాలజీ, ఇంగ్లీష్, చౌటుప్పల్ లో జేఎల్ ఇంగ్లీష్, పి జి టి ఇంగ్లీష్ బోధించుటకు సంబంధిత సబ్జెక్టులలో పీజీ తోపాటు బీఈడీ ఉత్తీర్ణులై ఉండి, ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ విద్య అర్హతల జిరాక్స్ పత్రాలతో దరఖాస్తు భువనగిరి నందు చేసుకుని హాజరుకావాలని తెలిపారు.

ఎల్లమ్మ పండుగలో ...చింతల

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మండలంలోని వడపర్తి గ్రామంలో కాంగ్రెస్ సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి నిర్వహించిన ఎల్లమ్మ పండుగ లో చింతల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తాను కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తున్నట్టుగా వస్తున్నటువంటి వార్తల విషయంలో తాను కాంగ్రెస్ పార్టీ అధినాయకులు తనతో మాట్లాడిన విషయం వాస్తవమేనని భువనగిరి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందించాలని తన ఆశయమని తెలియజేశారు. గత తొమ్మిది సంవత్సరాల నుండి టిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్నప్పటికీ వారు నా యొక్క సేవలను ఉపయోగించుకోలేకపోయారని, కాంగ్రెస్ పార్టీ అధినాయకురాలు సోనియా గాంధీ ని సంప్రదించిన తర్వాత నా నిర్ణయాన్ని ప్రకటిస్తానని తెలియజేశారు.

విద్యార్థులు విద్యతోపాటు క్రీడారంగంలోనూ ప్రతిభను చాటాలి

నవతెలంగాణ-మునుగోడు

విద్యార్థులు విద్యతోపాటు క్రీడారంగంలో కూడా రన్నించి ఉత్తమ ప్రతిభ కనబరిస్తే విద్యార్థులతోపాటు పాఠశాలకు కూడా మంచి గుర్తింపు లభిస్తుందని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తనయుడు కూసుకుంట్ల శ్రీనివాస్ రెడ్డి అన్నారు సోమవారం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ , ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన సందర్భంగా గిఫ్టఏ స్మైల్ లో భాగంగా మునుగోడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల త పాటు కస్తూర్బా బాలికల వసతి గృహంలోని విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్స్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత స్మార్ట్ ప్రపంచంలో విద్యార్థులు, యువకులలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించే విధంగా నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 50 లక్షల విలువ చేసే 750 స్పోర్ట్స్ కిట్లను కేజేఆర్ ఫౌండేషన్ ద్వారా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండా పురుషోత్తం రెడ్డి, ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ , పాల్వాయి జూనియర్ గోవర్ధన్ రెడ్డి , ఎంపీటీసీలు బొడ్డు శ్రావణి నాగరాజు గౌడ్ , ఈద నిర్మల శరత్ బాబు , పాఠశాల చైర్మన్ పందుల పాపయ్య , పట్టణ అధ్యక్షులు రావిరాల కుమారస్వామి , సోషల్ మీడియా మండల కన్వీనర్ బండారి ఎంకన్న , టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు నలపరాజు రమేష్ , బోయపర్తి సురేందర్ , డోకూరి వేణు రెడ్డి ఏరుకొండ నాగరాజ్ , బంగారు రవి , బోయ లింగస్వామి , బోయ సతీష్, పగిళ్ల రాము తదితరులు ఉన్నాం



చండూరు వాసికి డాక్టరేట్

నవతెలంగాణ-చండూర్

మున్సిపల్ పటణానికి చెందిన గంజి కొమరయ్య, పుష్పలత దంపతుల కుమారుడు గంజి మల్లేష్ డాక్టరేట్ పొందినట్లు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈయన భారతీయ భూవైజ్ఞానిక సర్వే శిక్షణా సంస్థ (జి.యస్.ఐ.టి.ఐ.) బండ్లగూడ (నాగోల్), హైదరాబాద్ కార్యాలయం లో సీనియర్ జియాలజిస్ట్ %డ% ఫ్యాకల్టీగా విదులు నిర్వహిస్తున్నారు. మల్లేష్ గంజి హైదరాబాద్లోని ఉస్మానియా యూనివర్సిటీలోని జియాలజీ విభాగం నుంచి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీ.హెచ్.డి) లభించిందని యూనివర్సిటీ అధికారులు వెల్లడించారు. అనార్థోసిటిక్ శిలల యొక్క పెట్రోలాజికల్ మరియు జియోకెమికల్ అధ్యయనాలు మరియు ఖమ్మం స్కిస్ట్ బెల్ట్, తెలంగాణాలో వాటి టెక్టోనిక్ సెట్టింగ్" అనే అంశంపై ప్రొఫెసర్ ఎం.ఎన్ రెడ్డి (రిటైర్డ్) పర్యవేక్షణలో మరియు ఎమెరిటస్ ప్రొఫెసర్ సి. లీలానందం (రిటైర్డ్) మార్గదర్శకత్వంలో పరిశోధన చేశారు.మల్లేష్ కు డాక్టరేట్ రావడం పట్ల స్థానికులు అభినందనలు తెలిపారు.



డీసీసీ బ్యాంకు బ్రాంచి ప్రారంభ ఏర్పాట్ల పరిశీలన

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణంలో త్వరలో ప్రారంభించనున్న నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకును డీసీసీబీచైర్మెన గొంగిడి మహేందర్ రెడ్డి ,సీఈవో మదన్మోహన్ పరిశీలించారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ బ్యాంకింగ్ రంగంలో అగ్రగామిగా నిలవాలన్నది లక్ష్యంగా బ్రాంచ్ లని విస్తరిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా చిట్యాల పట్టణంలో ఈ నెల26న రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలిమినేడు పిఎసిఎస్ చైర్మన్ రుద్రారపు బిక్షపతి, సింగిల్ విండో డైరెక్టర్ జగిని బిక్షం రెడ్డి, బిఆర్ ఎస్ నాయకులు గుండెబోయిన సైదులు, పొన్నం లక్ష్మయ్య జిట్ట చంద్రకాంత్, బ్రాంచ్ మేనేజర్ అశోక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-చండూరు

గట్టుప్పల గ్రామంలో నిర్మిస్తున్న కాంతి లాబరేటరీ అనుమతులను రద్దుచేసి కంపెనీ పనులను వెంటనే నిలిపివేయాలని, డిమాండ్ చేస్తూ నేడు తెరటుపల్లి గ్రామంలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఇడం కైలాసం కోరారు. కంపెనీ యాజమాన్యం ఇప్పటికైనా ఆలోచించి తమ పనులను నిలిపివేసి ప్రభుత్వం ఫార్మా కోసం ఏర్పాటు చేసిన ముచ్చర్ల లో కంపెనీ నిర్మాణాలు చేపట్టాలని తెలిపారు. ఎమ్మెల్యే కూసు కుంట్ల ప్రభాకర్ రెడ్డి గారు ముచ్చర్లలో కంపెనీ ఏర్పాటు చేసిన్నట్లయితే పూర్తిగా సహకరిస్తామన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సమావేశంలో మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు గోరిగ సత్తయ్య, మాజీ సర్పంచ్ పొరెడ్డి ముత్తి రెడ్డి పాల్గొన్నారు.

యాదవుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి

• ఎంపీపీ పల్లె కల్యాణి

నవతెలంగాణ-చండూరు

యాదవుల ఆర్థిక అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం తగిన కృషి చేస్తుందని ఎంపీపీ పల్లె కళ్యాణి అన్నారు. మండలం లోని పుల్లెంల గ్రామంలో 25 యూనిట్ల గొర్రెలను మంగళవారం ఆమె పంపిణీ చేసి మాట్లాడారు. ప్రభుత్వ పథకాన్ని సద్విని చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎండిఓ యాకుబ్ నాయక్, వెటర్నరీ డా. సునీత, సర్పంచ్ బొబ్బల సంధ్య, బీర్ఎస్ నాయకులు గోపిడి వెంకట్ రెడ్డి, బొడ్డు సతీష్, బొబ్బిల శ్రీనివాస్ రెడ్డి, కంబాలపల్లి వెంకన్న, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

జిల్లాలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల విద్యాలయాల్లో ఆంగ్ల మాధ్యమంలో బోధించేందుకు దరఖాస్తుల కోరుతున్నట్లు ఆర్ సి ఓ అరుణకుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. టిజిటి, పిజిటి సోషల్, డిఎల్ జువాలజీ, పొలిటికల్ సైన్స్ బోధించేందుకు అర్హత కలవారు జిల్లా కేంద్రంలోని గంధ వారి గూడెం రోడ్డులో గల సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలో ఈనెల 27న నిర్వహించే డెమోకు హాజరు కావాలని తెలిపారు. సంబంధిత అభ్యర్థులు బీఈడీ, పీజీలో 55 శాతం మార్కులు కలిగి ఉండాలని, తెలిపారు..

విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకోవాలి

• ఎస్సై సైదాబాబు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

విద్యార్థులు జీవిత ఆశయాలను సాధించేందుకు ముందస్తుగా లక్ష్యం ఎంచుకొని ఆ దిశగా కృషి చేయాలని స్థానిక ఎస్సై సైదా బాబు పేర్కొన్నారు. పట్టణ శివారులో గల మహాత్మా జ్యోతి రావ్ పూలే జూనియర్ కళాశాల విద్యార్థులకు. మంగళవారం నేటి సమాజం చెడు వ్యసనాలు, సైబర్ నేరాలు, చట్టం, పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ముఖ్యంగా చూడు స్నేహంతో ప్రారంభమై చేడు వ్యసనాలకు గురవుతారని పేర్కొన్నారు. విద్యార్థులు లక్ష్యం ఎంచుకొని గురువులు చూపిన మార్గంలో లక్ష్యసాధన కోసం కృషియాలన్నారు. ,అందరితో స్నేహభావంతో మెలగాలని, చెడు స్నేహాలు చేయొద్దని, సైబర్ క్రైమ్ గురించి, ఇతర అంశాల గురించి వివరించారు , ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ భవాని , పోలీసు సిబ్బంది, కళాశాల ఫ్యాకల్టీ పాల్గొన్నారు.

గీతాసారం డాక్యుమెంటరీ విడుదల చేసిన సర్పంచ్ మనీష్

నవతెలంగాణ-భువనగిరి రూరల్

నేటి సమాజంలో వస్తున్న వివిధ సామాజిక సమస్యలకు పరిష్కారం యుగాల కిందనే భగవంతుడు భగవద్గీత రూపంలో మానవాళికి అందించాడని వడాయిగూడెం గ్రామ సర్పంచ్ గుండు మనీష్ కుమార్ పేర్కొన్నారు. వడాయిగూడెం గ్రామానికి చెందిన కోట చంద్రశేఖర్ దర్శకత్వం వహించిన గీతా సారం డాక్యుమెంటరీ ఫిలింను మంగళవారం తన కార్యాలయంలో సర్పంచ్ మనీష్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రస్తుతం యువత తమ ఇష్టానుసారంగా జీవిస్తూ చెడుదారులకు వెళ్తూ ఇబ్బందులకు గురవుతున్నారని అలాంటివారికి గీతా సారం ఉపయోగపడుతుందని తెలిపారు. గీతా సారం డాక్యుమెంటరీ తీసిన చందు ని ఈ సందర్భంగా సర్పంచ్ అభినందించారు ఈ కార్యక్రమంలో వడాయిగూడెం బిఆర్ఎస్ గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి జక్కుల చంద్రయ్య యాదవ్, మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ నాయకుడు బి మురళీ యాదవ్, బిఆర్ఎస్ ఎస్సీ సెల అధ్యక్షుడు కోట చంద్రశేఖర్ (సిఎం), గ్రామ పంచాయతీ కో ఆప్షన్ సభ్యుడు కోట స్వామి, లక్ష్మణ్ , పండు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గుండాల

మండలంలోని నూనెగూడెం గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ వర్కర్ పాలడుగు అరవింద్ ఇటీవల ఆకస్మాత్తుగా గుండెపోటుతో మరణించాడు.మంగళవారం మృతుడి కుటుంబ సభ్యులను ఎంపీడీవో జి శ్రీనివాసులు,ఎంపీఓ పి జనార్దన్ రెడ్డిలు పరామర్శించి,ఎంపీడీవో కార్యాలయ అధికారులు,సిబ్బంది సహకారంతో 12వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.వీరితో పాటు పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్,సీహెచ్ రమేష్,దయాకర్ రెడ్డి,బాలలక్ష్మి,ఆర్ రమేష్,సరిత, తదితరులు ఉన్నారు.